

تفهيم السنة

تفهيم التوحيد

# తౌహీద్ ప్రబోధిని

## (తఫ్హీముత్తౌహీద్)

ముహమ్మద్ బిన్ సులైమాన్ తమీమి (రహ్మాలై)

تفهيم التوحيد

تفهيم السنة

# తౌహీద్ ప్రబోధిని


రచన:

**ముహమ్మద్ బిన్ సులైమాన్ తమీమి (రహ్మాలై)**

అనువాదం:

**హాఫిజ్ బద్రుల్ ఇస్లామ్**



**హదీస్ పబ్లికేషన్స్**

హైదరాబాద్

# Tafheem-Ut-Touheed

Towheed Prabodhini (Telugu)

Author : Mohahmed Bin Sulaiman Tameemi
Translator : Hafiz Badrul - Islam

Edited by : Hafiz Md. Abdur Rawoof Umari

*All Rights Reserved with Publishers*

First Edition : November 2005

Copies : 2000

**Price : Rs. 15/-**

**Published by**

**HADITH PUBLICATIONS**

**S. Abdul Wahid**

H.No. 8-4-549/314, Netaji Nagar,
Erragadda, Hyderabad-18 (A.P.) India. Phone: 23700081

*Copies can be had from*

**ABDUR RAHMAN ANAS**
S/o. **H.Md. Abdur Rawoof Umari**
B1/79, Western Colony,
Srisailam Dam (East), Kurnool Dist.
Phone: 08524- 285290 Cell: 9440189260

**MD. ABDUL MASTAN**
H.No. 19-428/30, Z.P. Colony
Chilkalpudi, Machilipatnam
Krishna Dist.-521002
Phone: 250027

**NIZAM MOHIUDDIN**
H.No. 51-987A, Plot. No.17
SBI Colony, Near Water Works
Kurnool - 518003
Phone: 251525

**JAWEED SAHEB**
I.I.R.C. Akbar Residence,
405 Town Kota Road,
Visakhapatanam
Phone: 9440532333

**HUSSAMI BOOK DEPOT.**
Machili Kaman, Hyderabad

**AL - ATHER ISLAMIC CENTER**
Purani Haveli, Hyderabad

**DECCAN TRADERS**
Moghalpura, Near Water Tank
Hyderabad

**HIMALAYA BOOK DISTUBURERS**
MJ Road, Ajanta Gate, Hyderabad

# ముందు మాట

తౌహీద్ విశ్వాసం ఇస్లాం ధర్మానికి పునాది వంటిది. ఏ విధంగానయితే ఒక భవనం పునాది లేకుండా నిలబడలేదో అదే విధంగా తౌహీద్ విశ్వాసం లేకుండా ఇస్లాం ధర్మకట్టడం నిలబడజాలదు. ఆదం ప్రవక్త (అలైహిస్సలామ్) నుంచి అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు ప్రవక్తలందరి సందేశం తౌహీదే (ఏక దైవారాధనే).

అరబ్బు ఎడారుల్లో షిర్క్ మండుటెండలు మరోమారు సర్వత్రా నిప్పులు చెరుగుతున్నప్పుడు, మూఢనమ్మకాల విషవాయువులు వడగాల్పులై వీస్తున్నప్పుడు షేఖుల్ ఇస్లాం ముహమ్మద్ బిన్ సులైమాన్ నోటి ద్వారా, ఆయన కలం ద్వారా అరబ్బు నాట మళ్ళీ చల్లటి తౌహీద్ పవనాలు వీచాయి. అంతటి వడగాల్పులు సైతం వర్షధారలుగా మారిపోయాయి. చివరికి అరబ్బు ద్వీపం సౌవుది అరేబియా అనే పేరుతో దైవగ్రంథం, దైవప్రవక్త సున్నతు ప్రబోధనా పరిమళాలతో మళ్ళీ సుగంధభరితమయింది.

షేఖుల్ ఇస్లామ్ (రహ్మాలై) ఎన్నో గ్రంథాలు రచించారు. వాటిలో ఒక చిన్న పుస్తకం 'అఖీదయె తౌహీద్' ఎంతో ప్రాచుర్యం పొందింది. వర్షం అందరికీ కారుణ్య ప్రదమైనట్లే తౌహీద్ మీద ఆయన రాసిన ఈ చిరు పుస్తకం కూడా పండితులు, విద్యార్థులందరికీ మార్గదర్శకం అయింది. ఈ పుస్తకంలో దేవుని ఏకత్వాన్ని (తౌహీద్‌ను) చాలా సుబోధకంగా వివరించటం జరిగింది. ఒట్టి తౌహీదే కాదు, ఆ తౌహీద్ నావను ముంపుకు గురిచేయగల షిర్క్ రుగ్మతలను గురించి కూడా ఈ పుస్తకంలో విశదీకరించటం జరిగింది. అంతేకాదు, నబువ్వత్, రిసాలత్, తాగూత్ గుర్తింపు మరియు ఇతర విషయాలు కూడా ఇందులో బోధించబడ్డాయి. వాటి గురించి తెలుసుకోవటం ప్రతి ముస్లిం విధి.

తెలుగు ప్రజలకు తౌహీద్ (ఏకదైవారాధన)ను సులభమైన పద్ధతిలో బోధించటానికి మేము ఈ పుస్తకాన్ని వెలువరిస్తున్నాం. విశ్వప్రభువైన అల్లాహ్ మేము చేసిన ఈ చిరు కృషిని ఆమోదించి, ఈ సత్కార్యానికి ఆర్థికంగా మరియు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందజేసిన వారందరికీ ఉత్తమ ప్రతి ఫలాన్ని ప్రసాదించుగాక. (ఆమీన్)

– హాఫిజ్ ముహమ్మద్ అబ్దుర్రవూఫ్ ఉమరీ

# తొలి పలుకులు

అల్‌హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్, వస్సలాతు వస్సలాము అలా సయ్యిదిల్ ముర్‌సలీన్ వ బాద్!

తౌహీద్ ఇస్లాం ధర్మానికి పునాది వంటిది. ఒక్క మాటలో చెప్పాలంటే మానవ సృష్టి లక్ష్యం తౌహీద్. తౌహీద్ గురించి బోధించటానికి, దాన్ని ప్రచారం చేయటానికి ప్రవక్తలు పంపబడ్డారు. ఆ తౌహీద్‌కు ఆధిక్యత నొసంగటానికే ధర్మసందేశ ప్రచార రంగం ఉనికిలోకి వచ్చింది. సత్యాసత్యాల మధ్య ఘర్షణలు, దైవ విరోధం–ఇస్లాంల మధ్య యుద్ధాలు, దైవప్రవక్త అనుచరుల వీర మరణాలు, ప్రవక్తల మీద కష్టాల కొండలు ఈ తౌహీద్ ప్రచారం మూలంగానే వచ్చి పడ్డాయి. తౌహీద్ సర్వత్రా వ్యాపించినప్పుడే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. శ్రేయో శుభాలు ప్రాప్తమవుతాయి. ఈనాడు మనిషి తౌహీద్‌కు దూరమవటం మూలంగానే మానవత్వానికి, సహజత్వానికి దూరమయిపోతున్నాడు.

తౌహీద్ సందేశాన్ని పునరుజ్జీవింపచేయటం ద్వారా ఆ అగాధాన్ని పూరించవచ్చు. దైవప్రవక్త (సల్లం) తన సందేశం, తన ఆచరణ ద్వారా రుజువు చేసినట్లు, సమీప చరిత్రలో షేఖ్ ముహమ్మద్ బిన్ సులైమాన్ తమీమి (రహ్మలై) అందుకు నిదర్శనంగా నిలిచారు. కాలక్రమంలో మానవజాతి మరోసారి షిర్క్ మహమ్మారికి గురై సూర్యచంద్రుల్ని, చెట్లు, పుట్టలు, రాళ్ళురప్పల్ని పూజించటం మొదలుపెట్టినప్పుడు ఆ పుణ్య పురుషుడు అరబ్బునాట తన ప్రసంగాలతో, రచనలతో తౌహీద్ దివ్వెలను వెలిగించాడు.

ఆయన రచించిన గ్రంథాల్లో 'అఖీదయె తౌహీద్'కు చాలా గొప్ప స్థానం లభించింది. ఆ పుస్తకాన్ని ఉర్దూలో అనువాదం చేసేభాగ్యం నాకు కలిగింది. నేను దాన్ని 'తఫ్‌హీముత్తౌహీద్' అనే పేరుతో పాఠకులకు అందజేశాను. అల్లాహ్ ప్రజలందరికి ఈ పుస్తకం ద్వారా సన్మార్గాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ......

– ముహమ్మద్ యాఖూబ్ షేఖ్

*(ఫాజిల్, మదీనా యూనివర్శిటీ)*

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

# తౌహీద్ ప్రబోధిని

**1వ ప్ర: ప్రతి మనిషి తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన మూడు ప్రాథమిక సూత్రాలు ఏవి?**

జ : 1) తన నిజ ప్రభువును గుర్తించటం. 2) ఇస్లాం ధర్మం గురించి తెలుసుకోవటం. 3) ముహమ్మద్ (సల్లం) గురించి తెలుసుకోవటం.

**2వ ప్ర: మీ రబ్ (ప్రభువు, పరిపోషకుడు) ఎవరు?**

జ : నా ప్రభువు అల్లాహ్. ఆయన తన అనుగ్రహాల ద్వారా నన్ను, నా చుట్టూ ఉన్న ఈ లోకాన్నంతటినీ పోషిస్తున్నాడు. ఆయన నా ఆరాధ్యదైవం, నా ఆరాధనలకు అర్హుడు. ఆయన తప్ప నేను పూజించదగిన దేవుడు మరొకడు లేనేలేడు. అల్లాహ్ తప్ప ఈ విశ్వంలోని వస్తువులన్నీ సృష్టితాలే. వాటిలో నేనూ ఒకణ్ణి.

**అల్లాహ్‌యే నిజప్రభువని ఖుర్‌ఆన్ ద్వారా నిరూపించండి?**

ٱلۡحَمۡدُ لِلَّهِ رَبِّ ٱلۡعَٰلَمِينَ

**"అల్‌హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్"** ***(ఫాతిహా సూరా : 2వ సూక్తి)***

సకల స్తోత్రాలు సర్వలోకాలకూ ప్రభువైన అల్లాహ్‌కే శోభిస్తాయి.

**3వ ప్ర : 'రబ్' అనే పదానికి అర్థం ఏమిటి?**

జ : రబ్ అంటే యజమాని, ఆరాధించదగినవాడు, విశ్వవ్యవస్థను నడిపించేవాడు అని అర్థం. మన ఆరాధనలకు అర్హుడు, హక్కుదారుడు కేవలం ఆయన మాత్రమే.

**4వ ప్ర : మీరు మీ నిజ ప్రభువును ఏ విధంగా గుర్తించారు?**

జ : ఆయన నిదర్శనాలను, ఆయన సృష్టితాలను చూసి గుర్తించాను. పగలు,

రాత్రి, సూర్యుడు, చంద్రుడు ఆయన నిదర్శనాలు. ఇకపోతే ఏడు ఆకాశాలు, వాటిమధ్య ఉన్నవి, ఏడు భూములు, వాటి మధ్య ఉన్నవి, ఇంకా భూమి ఆకాశాల మధ్య ఉన్నవి ఆయన సృష్టితాలు.

అందుకు తొలి రుజువు ఈ దైవసూక్తి :

وَمِنْ اٰيٰتِهِ الَّيْلُ وَالنَّهَارُ وَالشَّمْسُ وَالْقَمَرُ ۚ لَا تَسْجُدُوْا لِلشَّمْسِ وَلَا لِلْقَمَرِ
وَاسْجُدُوْا لِلّٰهِ الَّذِيْ خَلَقَهُنَّ اِنْ كُنْتُمْ اِيَّاهُ تَعْبُدُوْنَ ۝

**"వమిన్ ఆయాతిహిల్లైలువ న్నహారు వష్షమ్సు వల్ ఖమరు లాతస్జుదూ లిష్షమ్సి వలా లిల్‌ఖమరి వస్జుదూ లిల్లాహిల్లజీ ఖలఖహున్న ఇన్‌కుంతుమ్ ఇయ్యాహు తాబుదూన్"**

***(హామీమ్ సజ్‌దహ్ : 37వ సూక్తి)***

ఈ రేయింబవళ్లూ, ఈ సూర్యచంద్రులూ, అల్లాహ్ సూచనల్లోనివే. సూర్యచంద్రులకు సాష్టాంగపడకండి, వాటిని సృజించిన దేవునికి సాష్టాంగపడండి, నిజంగానే మీరు ఆయనను ఆరాధించేవారు అయితే.

**రెండవ రుజువు :**

اِنَّ رَبَّكُمُ اللّٰهُ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ فِيْ سِتَّةِ اَيَّامٍ
ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ ۟ يُغْشِي الَّيْلَ النَّهَارَ يَطْلُبُهٗ حَثِيْثًا ۙ
وَّالشَّمْسَ وَالْقَمَرَ وَالنُّجُوْمَ مُسَخَّرٰتٍ بِاَمْرِهٖ ؕ اَلَا لَهُ الْخَلْقُ وَالْاَمْرُ ؕ
تَبٰرَكَ اللّٰهُ رَبُّ الْعٰلَمِيْنَ ۝

**ఇన్న రబ్బకుముల్లాహుల్లజీ ఖలఖస్సమావాతి వల్ అర్జ ఫీ సిత్తతి అయ్యామిన్ సుమ్మస్తవా అలల్ అర్షి యుగ్‌షిల్లైల న్నహార యత్‌లుబుహూ హసీసన్ వ్వష్షమ్స వల్‌ఖమర వన్నుజూమ ముసఖ్ఖరాతిమ్ బిఅమ్‌రిహీ అలా లహుల్ ఖల్‌ఖు వల్ అమ్ర్. తబారకల్లాహు రబ్బుల్ ఆలమీన్.**

***(ఆరాఫ్ సూరా: 54వ సూక్తి)***

వాస్తవంగా మీ ప్రభువు అల్లాహ్‌యే. ఆయన ఆకాశాలనూ, భూమినీ ఆరు దినాలలో సృష్టించాడు. తర్వాత తన రాజ్యపీఠాన్ని అలంకరించాడు. రాత్రిని పగటిపై కప్పివేస్తాడు. ఆ తరువాత పగలు రాత్రి వెంట పరుగు

తీస్తూ ఉంటుంది. ఇంకా ఆయన సూర్యుణ్ణి, చంద్రుణ్ణి, నక్షత్రాలను పుట్టించాడు. అన్నీ ఆయన ఆజ్ఞకు కట్టుబడి ఉన్నాయి. తెలుసుకోండి! సృష్టి ఆయనదే. దానిపై ఆధిపత్యమూ ఆయనదే. అల్లాహ్ అనంతమైన శుభాలు కలవాడు. సకల లోకాలకు ప్రభువు.

గుర్తుంచుకోండి! సృష్టికర్త అవటం, పరిపాలకుడు అవటం అల్లాహ్‌కు మాత్రమే ప్రత్యేకం. సృష్టి అంతటికీ ప్రభువైన అల్లాహ్ గొప్ప గుణవిశేషాలు కలవాడు.

**5వ ప్ర : మీ ధర్మం ఏది?**

**జ :** నా ధర్మం ఇస్లామ్. ఇస్లాం అంటే విశ్వమంతటికీ ఏకైక ప్రభువైన అల్లాహ్ విధేయతకు, ఆయన ఆజ్ఞాపాలనకు తనను తాను అంకితం చేసుకోవటం.

అందుకు ఖుర్‌ఆన్ ద్వారా-

**మొదటి రుజువు :**

إِنَّ الدِّينَ عِندَ اللَّهِ الْإِسْلَامُ

**"ఇన్నద్దీన ఇందల్లాహిల్ ఇస్లామ్"**

అల్లాహ్ దృష్టిలో ధర్మం ఇస్లామ్ మాత్రమే.

**రెండో రుజువు :**

وَمَن يَبْتَغِ غَيْرَ الْإِسْلَامِ دِينًا فَلَن يُقْبَلَ مِنْهُ ۚ
وَهُوَ فِي الْآخِرَةِ مِنَ الْخَاسِرِينَ ۝

**"వ మైంయ్యబ్‌తగి గైరల్ ఇస్లామి దీనన్ ఫలైం య్యుఖ్‌బల మిన్‌హు వహువ ఫిల్ ఆఖిరతి మినల్ ఖాసిరీన్."** **(ఆలి ఇమ్రాన్ సూరా, 85వ సూక్తి)**

ఎవడైనా ఈ విధేయతా విధానాన్ని (ఇస్లామ్‌ను) కాక మరొక మార్గాన్ని అవలంబించదలిస్తే, ఆ మార్గం ఎంతమాత్రం ఆమోదించబడదు. అతడు పరలోకంలో విఫలుడౌతాడు, నష్టపోతాడు.

**మూడో రుజువు :**

الْيَوْمَ أَكْمَلْتُ لَكُمْ دِينَكُمْ وَأَتْمَمْتُ عَلَيْكُمْ نِعْمَتِي
وَرَضِيتُ لَكُمُ الْإِسْلَامَ دِينًا ۚ

**"అల్‌యౌమ అక్‌మల్‌తు లకుమ్ దీనకుమ్ వ అత్‌మమ్‌తు అలైకుమ్ నీమతీ వరజీతు లకుముల్ ఇస్‌లామ దీనా."**

***(అల్ మాయిదా సూరా, 3వ సూక్తి)***

ఈనాడు నేను మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం చేశాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను. మీ కొరకు ఇస్లామ్‌ను మీ ధర్మంగా అంగీకరించాను.

**6వ ప్ర : ఇస్లాం ధర్మం ఏ విషయాల మీద ఆధారపడి ఉంది?**

జ : ఇస్లాం ధర్మం ఐదు ముఖ్య విషయాల మీద ఆధారపడి ఉంది.

**మొదటి విషయం :**

అల్లాహ్ తప్ప నిజ ఆరాధ్య దేవుడు మరెవ్వడూ లేడని, ఆయన మాత్రమే ఆరాధనలకు అర్హుడనీ, ముహమ్మద్ (సల్లం) దేవుని దాసుడు మరియు దైవప్రవక్త అని ధృవీకరించటం.

**రెండో విషయం :**

నమాజ్ స్థాపించటం.

**మూడో విషయం :**

జకాత్ చెల్లించటం.

**నాలుగో విషయం :**

శుభప్రదమైన రమజాన్ మాసంలో ఉపవాసాలు పాటించటం.

**ఐదో విషయం :**

(ధనపరంగా, ప్రాణపరంగా) స్తోమత ఉంటే అల్లాహ్ గృహం (కాబా) యాత్ర చేయటం.

**7వ ప్ర : ఈమాన్ అంటే ఏమిటి?**

జ : అల్లాహ్‌ను, ఆయన దూతలను, ఆయన గ్రంథాలను, ఆయన ప్రవక్తలను, పరలోక దినాన్ని, మంచి జరిగినా చెడు జరిగినా అంతా అల్లాహ్ తరఫునే జరుగుతుందనే విషయాన్ని నమ్మటం – ఈమాన్.

**అందుకు రుజువు**

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

آمَنَ الرَّسُولُ بِمَا أُنزِلَ إِلَيْهِ مِن رَّبِّهِ وَالْمُؤْمِنُونَ ۚ
كُلٌّ آمَنَ بِاللَّهِ وَمَلَائِكَتِهِ وَكُتُبِهِ وَرُسُلِهِ

**"ఆమనర్రసూలు బిమా ఉన్‌జిల ఇలైహి మిర్రబ్బిహీ వల్ మూమినూన్. కుల్లున్ ఆమన బిల్లాహి వ మలాయికతిహీ వ కుతుబిహీ వ రుసులిహీ."**

***(బఖర సూరా, 285వ సూక్తి)***

ప్రవక్త తనపై తన ప్రభువు నుండి అవతరించినదాన్ని విశ్వసించాడు, ఈ ప్రవక్తను విశ్వసించేవారు కూడా దానిని హృదయపూర్వకంగా స్వీకరించారు. వారంతా అల్లాహ్‌నూ, ఆయన దూతలనూ, ఆయన గ్రంథాలనూ, ఆయన ప్రవక్తలను విశ్వసిస్తారు.

**8వ ప్ర : ఇహ్సాన్ అనగా నేమి?**

**జ :** అల్లాహ్‌ను చూస్తున్నాననే భావంతో ఆయన్ని ఆరాధించటం లేదా ఆ భావం కలగకపోతే కనీసం ఆయనైనా తప్పకుండా తమను గమనిస్తుంటాడన్న భావంతో ఆయన్ని ఆరాధించటాన్ని 'ఇహ్సాన్' అని అంటారు.

**రుజువు**

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

إِنَّ اللَّهَ مَعَ الَّذِينَ اتَّقَوا وَّالَّذِينَ هُم مُّحْسِنُونَ ۝

**ఇన్నల్లాహ మ అల్లజీనత్తఖౌ వల్లజీనహుమ్ ముహ్సినూన్.** ***(నహ్లా : 128)***

అల్లాహ్ తన భీతికలవారికి మరియు ఉత్తములకు తోడుగా ఉంటాడు.

**9వ ప్ర : మీ ప్రవక్త ఎవరు?**

**జ :** నా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) బిన్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ బిన్ హాషిమ్. హాషిమ్ ఖురైష్ తెగకు చెందినవారు. ఖురైష్ కనానా వంశానికి చెందినది. కనానా అరబ్బు జాతికి చెందినది. అరబ్బు జాతి ఇస్మాయీల్ ప్రవక్త సంతానం. ఇస్మాయీల్ ఇబ్రాహీమ్ ప్రవక్త కుమారులు. ఇబ్రాహీమ్ నూహ్ ప్రవక్త సంతతికి చెందినవారు.

**10వ ప్ర : ఆయన్ని దేని ద్వారా 'నబీ' మరియు దేనిద్వారా 'రసూల్'గా నియమించటం జరిగింది?**

**జ :** ఆయన్ని 'ఇఖ్'ర' (చదువు అనే పదం) ద్వారా 'నబీ'గా మరియు 'ముద్దస్సిర్' అనే పదం ద్వారా రసూల్‌గా నియమించటం జరిగింది.

**11వ ప్ర : ఆయనగారి ఒక మహిమ వివరించండి?**

**జ :** దివ్య ఖుర్ఆన్ ఆయనగారి ఒక మహిమ. అది తనలాంటి ఒక సూరానుగాని లేక ఒక సూక్తినిగాని రచించి తీసుకురమ్మని మానవాళికి సవాలు విసిరింది. కాని మానవులెవరూ ఆ సవాలును ఎదుర్కోలేకపోయారు.

**మొదటి రుజువు**

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

وَإِنْ كُنْتُمْ فِي رَيْبٍ مِّمَّا نَزَّلْنَا عَلَىٰ عَبْدِنَا فَأْتُوا بِسُورَةٍ مِّنْ مِّثْلِهِ
وَادْعُوا شُهَدَاءَكُمْ مِّنْ دُونِ اللَّهِ إِنْ كُنْتُمْ صَادِقِينَ ۝

**వ ఇన్ కుంతుమ్ ఫీ రైబిమ్ మిమ్మా నజ్జల్'నా అలా అబ్'దినా ఫాతూబి సూరతిమ్ మిమ్మిస్'లిహీ వద్'వూ షుహదాఅకుమ్ మిన్ దూనిల్లాహి ఇన్‌కుంతుమ్ సాదిఖీన్. (బఖర సూరా, 23వ సూక్తి)**

మేము మా దాసునిపై అవతరింపజేసిన గ్రంథం గురించి, అది మా గ్రంథం అవునో కాదో అని మీకు సందేహం ఉన్నట్లయితే దాని వంటి ఒక్క సూరానైనా మీరు రచించి తీసుకురండి. మీ సహచరులందరినీ పిలుచుకోండి. ఒక్క అల్లాహ్ తప్ప మరెవరి సహాయాన్నయినా పొందండి. మీరు సత్యవంతులే అయితే ఈ పని చేసి చూపించండి.

**రెండవ రుజువు**

قُلْ لَّئِنِ اجْتَمَعَتِ الْإِنْسُ وَالْجِنُّ عَلَىٰ أَنْ يَأْتُوا بِمِثْلِ هَٰذَا
الْقُرْآنِ لَا يَأْتُونَ بِمِثْلِهِ وَلَوْ كَانَ بَعْضُهُمْ لِبَعْضٍ ظَهِيرًا ۝

**"ఖుల్లయినిజ్'తమఅతిల్ ఇన్'సు వల్ జిన్ను అలా ఐంయ్యాతూ బి మిస్'లి హాజల్ ఖుర్ఆన్ లా యాతూన బి మిస్'లిహీ వలౌకాన బాజుహుమ్ లిబాజిన్ జహీరా."** ***(బనీ ఇస్రాయీల్ సూరా, 88వ సూక్తి)***

ఇలా అను : ఒకవేళ మానవులూ జిన్నాతులూ అందరూ కలిసి ఈ ఖుర్ఆన్ వంటి దానిని దేనినయినా తీసుకువచ్చే ప్రయత్నం చేసినప్పటికీ వారందరూ ఒకరికొకరు సహాయులైనప్పటికీ తీసుకురాలేరు.

**12వ ప్ర : ముహమ్మద్ (సల్లం) దైవప్రవక్త అని ఖుర్ఆన్ ద్వారా రుజువు చూపించండి?**

**జ : మొదటి రుజువు**

విశ్వప్రభువు సెలవిచ్చాదు :

وَمَا مُحَمَّدٌ اِلَّا رَسُوْلٌ ۚ قَدْ خَلَتْ مِنْ قَبْلِهِ الرُّسُلُ ۗ
اَفَاۡئِنْ مَّاتَ اَوْ قُتِلَ انْقَلَبْتُمْ عَلٰٓى اَعْقَابِكُمْ ۗ وَمَنْ يَّنْقَلِبْ عَلٰى عَقِبَيْهِ
فَلَنْ يَّضُرَّ اللّٰهَ شَيْـًٔا ۗ وَسَيَجْزِى اللّٰهُ الشّٰكِرِيْنَ ۝

**"వమా ముహమ్మదున్ ఇల్లా రసూల్. ఖద్ ఖలత్ మిన్ ఖబ్‌లిహిర్రుసుల్. అఫఇమ్మాత అవ్ ఖుతిలన్ ఖలబ్‌తుమ్ అలా ఆఖాబికుమ్ వమైం యన్‌ఖలిబ్ అలా అఖిబైహి ఫలైం యజుర్రల్లాహ షైఅ. వ సయజ్‌జిల్లా హుష్షాకిరీన్."**

***(ఆలి ఇమ్రాన్ సూరా, 144వ సూక్తి)***

ముహమ్మద్ ఒక ప్రవక్త తప్ప మరేమీ కారు. అతనికి పూర్వం – ఇంకా ఎందరో ప్రవక్తలు గతించారు. అలాంటప్పుడు ఒకవేళ అతను మరణిస్తే లేక హత్యచేయబడితే మీరు వెనుకంజవేసి మరలిపోతారా? జ్ఞాపకం ఉంచుకోండి. మరలిపోయేవాడు అల్లాహ్‌కు ఏమాత్రం నష్టం కలిగించలేడు. కాని అల్లాహ్‌కు కృతజ్ఞత చూపేదాసులుగా జీవించేవారిని ఆయన తగు విధంగా బహూకరిస్తాడు.

**రెండవ రుజువు**

مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ ۗ وَالَّذِيْنَ مَعَهٗٓ اَشِدَّآءُ
عَلَى الْكُفَّارِ رُحَمَآءُ بَيْنَهُمْ

**"ముహమ్మదుర్రసూలుల్లాహ్ వల్లజీన మఅహూ అషిద్దావు అలల్ కుఫ్ఫారి రుహమాఉ బైనహుమ్...." (ఫతహ్ సూరా, 29వ సూక్తి)**

ముహమ్మద్ అల్లాహ్ ప్రవక్త. ఆయన వెంట ఉన్నవారు అవిశ్వాసుల పట్ల కఠినులుగానూ, పరస్పరం కరుణామయులుగానూ ఉంటారు.

**13వ ప్ర : ముహమ్మద్ (సల్లం) 'నబీ' అని ఖుర్ఆన్ ద్వారా నిరూపించండి.**

**జ :** అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు.

مَا كَانَ مُحَمَّدٌ اَبَآ اَحَدٍ مِّنْ رِّجَالِكُمْ وَلٰكِنْ
رَّسُوْلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ

"మాకాన ముహమ్మదున్ అబా అహదిమ్ మిర్రిజాలికుమ్ వలాకిర్రసూలల్లాహి వ ఖాతమన్నబియ్యీన్."

***(అహ్‌జాబ్ సూరా, 40వ సూక్తి)***

(మానవులారా!) ముహమ్మద్ మీలోని ఏ పురుషునికీ తండ్రికారు. కాని ఆయన అల్లాహ్ యొక్క ప్రవక్త, దైవప్రవక్తల పరంపరను సమాప్తం చేసే చివరివారు.

**గమనిక :** పై సూక్తి ముహమ్మద్ (సల్లం) 'నబీ' మాత్రమే కాదు, అంతిమ నబీ అని కూడా రుజువు చేస్తోంది.

**14వ ప్ర : ముహమ్మద్ (సల్లం)ను అల్లాహ్ దేనికోసం పంపించాడు?**

**జ :** ఒకే ఒక్కడైన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించమనీ, ఆయన్ని వదలి మరెవరినీ ఆరాధ్యదేవునిగా చేసుకోవద్దని మానవులకు ప్రబోధించటానికి పంపించాడు. ముహమ్మద్ (సల్లం) సృష్టిరాశులను పూజించవద్దని దైవదూతలు, దైవప్రవక్తలు, పుణ్యాత్ములు, చెట్లు పుట్టలు, రాళ్లు రప్పలు దేవుళ్లు కారని మానవులకు హితోపదేశం చేశారు.

**మొదటి రుజువు**

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

وَمَآ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ مِنْ رَّسُوْلٍ اِلَّا نُوْحِيْٓ اِلَيْهِ اَنَّهٗ لَآ
اِلٰهَ اِلَّآ اَنَا فَاعْبُدُوْنِ ۝

**"వమా అర్‌సల్‌నా మిన్ ఖబ్‌లిక మిర్రసూలిన్ ఇల్లా నూహీ ఇలైహి అన్నహూ లా ఇలాహ ఇల్లా అన ఫాఋదూన్."**

మేము నీకు పూర్వం ఏ ప్రవక్తను పంపినా, అతనికి వహీ ద్వారా "నేను తప్ప ఆరాధ్యుడు లేడు. కనుక మీరు నాకే దాస్యం చేయండి" అనే విషయాన్నే తెలియజేశాము. (అంబియా సూరా :25వ సూక్తి)

**రెండవ రుజువు:**

وَلَقَدْ بَعَثْنَا فِيْ كُلِّ اُمَّةٍ رَّسُوْلًا
اَنِ اعْبُدُوا اللّٰهَ وَاجْتَنِبُوا الطَّاغُوْتَ

**"వలఖద్ బఅస్‌నా ఫీ కుల్లి ఉమ్మతి(రసూలన్ అనీబుదుల్లాహ వజ్తనిబుత్తాగూత"**

మేము ప్రతి జాతిలో ఒక ప్రవక్తను ప్రభవింపజేశాము. అతని ద్వారా అందరికీ ఇలా హెచ్చరిక చేశాము : "అల్లాహ్‌ను ఆరాధించండి, మిధ్యాదైవాల (తాగూత్) ఆరాధనకు దూరంగా ఉండండి."

*(నహ్లా సూరా : 36వ సూక్తి)*

**మూడో రుజువు:**

وَسْئَلْ مَنْ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ مِنْ رُّسُلِنَآ
اَجَعَلْنَا مِنْ دُوْنِ الرَّحْمٰنِ اٰلِهَةً يُّعْبَدُوْنَ

**వస్అల్ మన్ అర్‌సల్‌నా మిన్ ఖబ్‌లిక మి(రుసులినా అజఅల్‌నా మిన్ దూని(రహ్మాని ఆలిహతైం య్యూబదూన్.**

నీకు పూర్వం ప్రవక్తలను అడిగి చూడు, మేము కరుణామయుడైన దేవుణ్ణి తప్ప ఇతర దైవాలను కూడా ఆరాధనకు నిర్ణయించామా అని.

*(జుఖ్‌రుఫ్ సూరా : 45)*

**నాల్గవ రుజువు:**

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు

وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْاِنْسَ اِلَّا لِيَعْبُدُوْنِ

**"వమా ఖలఖ్‌తుల్ జిన్న వల్ ఇన్‌స ఇల్లా లియాబుదూన్."**

నేను జిన్నాతులను, మానవులను కేవలం నా ఆరాధన కోసం మాత్రమే పుట్టించాను. *(జారియాత్ సూరా : 56)*

**గమనిక:** అల్లాహ్ సృష్టిరాశులను కేవలం తన ఆరాధన కోసం పుట్టించాడనీ, దీనిద్వారా బోధపడుతోంది. తన దాసులకు తౌహీద్ మరియు ఆరాధన గురించి బోధించేందుకు అల్లాహ్ ప్రవక్తలను వారిదగ్గరికి పంపించాడు.

**15వ ప్ర : తౌహీదె రుబూబియ్యత్‌కు, తౌహీదె ఉలూహియ్యత్‌కు మధ్య భేదం ఏమిటి?**

**జ :** తౌహీదె రుబూబియ్యత్: అల్లాహ్ క్రియలను తౌహీదె రుబూబియ్యత్ అని అంటారు. ఉదా: సృష్టిరాశులను సృష్టించటం, వారికి ఆహారాన్ని ప్రసాదించటం, జీవన్మరణాలు ఇవ్వటం, వర్షం కురిపించటం, మొక్కలు మొలకెత్తించటం, వ్యవహారాలన్నిటికీ వ్యూహరచన చేయటం.

**తౌహీదె ఉలూహియ్యత్ :** దాసుని క్రియలను తౌహీదె ఉలూహియ్యత్ అని అంటారు. ఉదా: దుఆలు చేయటం, అల్లాహ్‌కు భయపడటం, అల్లాహ్ మీద ఆశను కలిగివుండటం, అల్లాహ్‌ను నమ్ముకోవటం, ఆయన వైపు మరలటం, ఆయన పేర మొక్కుబడి చేసుకోవటం, ఆ పవిత్రుణ్ణే సహాయం చేయమని అర్థించటం, ఇవి గాకుండా ఆరాధనల్లోని ఇతర రకాలన్నీ కూడా తౌహీదె ఉలూహియ్యత్ క్రిందికి వస్తాయి.

**16వ ప్ర : అల్లాహ్‌కు తప్ప మరెవరికి చేసినా ధర్మసమ్మతం కాని ఆరాధనలు ఏవి?**

**జ :** దుఆ చేయటం, సహాయం కోసం అర్థించటం, మొరపెట్టుకోవటం, ఖుర్బానీ చేయడం, మొక్కుబడి చేసుకోవటం, భయపడటం, ఇష్టపడటం, ఆశించటం, లాభనష్టాలు కలిగిస్తారని భావించటం, నమ్ముకోవటం, మరలటం, ప్రేమించటం, భీతిల్లటం, రుకూ చేయటం, సజ్దా చేయటం, అణకువతో మెలగటం, ఆయన ముందే లొంగటం, ఆ పవిత్రుని ఔన్నత్యాన్నే కీర్తించటం – ఇవన్నీ ఉలూహియ్యత్‌లోని ముఖ్యమైన విషయాలు.

**17వ ప్ర : అల్లాహ్ చేయమని ఆజ్ఞాపించిన పెద్ద పనేంటి? ఏ పని చేయవద్దని విశ్వప్రభువు కఠినంగా హెచ్చరించాడు?**

**జ :** అల్లాహ్ చేయమని ఆజ్ఞాపించిన ఆ పెద్ద పని – ఆయనొక్కణ్ణే ఆరాధించటం. ఆయనకు మాత్రమే దాస్యం చేయటం. ఆయన చేయవద్దని వారించిన పెద్ద నేరం – ఆయనకు సమానులుగా ఇతరులను నిలబెట్టటం (షిర్క్ చేయటం). అదేమిటంటే అల్లాహ్‌తో పాటు ఇంకెవరినైనా పిలవటం లేక ఆరాధనల్లో దేన్నయినా దైవేతరుల కొరకు చేయటం. కనుక ఎవరైతే ఏ ఆరాధననైనా అల్లాహ్‌కుగాకుండా మరెవరికోసమైనా చేస్తే నిజానికి అతను వారిని తమ ప్రభువుగా, తమ దేవుడిగా చేసుకున్నట్లే. వారిని అల్లాహ్‌కు సమానంగా నిలబెట్టినట్లే. దైవేతరులకోసం ఏ ఒక్క ఆరాధన చేసినా అది షిర్క్ అయిపోతుంది.

**18వ ప్ర : తప్పనిసరిగా తెలుసుకొని విధిగా ఆచరించదగిన మూడు విషయాలు ఏవి?**

**జ :** మొదటి విషయం : నిశ్చయంగా అల్లాహ్ మనల్ని పుట్టించాడు. మనకు

ఆహారాన్ని ప్రసాదించాడు. మనల్ని నిస్సహాయులుగా వదిలిపెట్టలేదు. పైగా మన దగ్గరికి తన ప్రవక్తలను పంపించాడు. ఎవరయితే వారికి విధేయత చూపుతారో వారు స్వర్గానికి వెళ్తారు. మరెవరయితే వారిని ధిక్కరిస్తారో వారు నరకాగ్నికి ఆహుతి అవుతారు.

**రెండో విషయం:**

తన సృష్టిరాశుల్లో ఎవరినయినా తనకు భాగస్వామిగా నిలబెట్టడాన్ని విశ్వ ప్రభువు ఎన్నటికీ ఇష్టపడడు. అతను తన సన్నిహిత దూత అయినా లేక ప్రవక్త అయినా సరే.

**మూడో విషయం :**

దైవప్రవక్త (సల్లం) విధేయతను, దేవుని ఏకత్వాన్ని నమ్మినవాడికి అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త విరోధులతో సంబంధం (స్నేహం) పెట్టుకోవటం ధర్మసమ్మతం కాదు. వారు ఎంత అతని సన్నిహితులైనా సరే.

**19వ ప్ర : అల్లాహ్ అనేదానికి అర్థం ఏమిటి?**

**జ :** తనకు దాస్యం చేయటం, తనను ఆరాధించటం సృష్టిరాశులందరిపై విధి అయినటువంటివాడు.

**20వ ప్ర : అల్లాహ్ మిమ్మల్ని దేనికోసం పుట్టించాడు?**

**జ :** తన ఆరాధన (తన దాస్యం) కోసం పుట్టించాడు.

**21వ ప్ర : ఆయన్ని ఆరాధించటం అంటే ఏమిటి?**

**జ :** ఆయన ఒక్కడేనని మనసా వాచా నమ్మి ఆయనకు విధేయత చూపటం, ఆయన ఆజ్ఞల్ని పాటించటం.

**22వ ప్ర : అందుకు రుజువు ఏమిటి?**

**జ :** ప్రభువు ఇలా సెలవిచ్చాడు :

وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنسَ إِلَّا لِيَعْبُدُونِ ۝

**"వమా ఖలఖ్తుల్ జిన్న వల్ ఇన్స ఇల్లా లియాబుదూన్"**

నేను జిన్నాతులను, మానవులను కేవలం నా ఆరాధన కోసం పుట్టించాను.

*(జారియాత్ సూరా : 56)*

**23వ ప్ర : అల్లాహ్ మనపై విధిగా చేసిన మొదటి విషయం ఏమిటి?**

**జ :** (తాగూత్ అనగా) బూటకపు దేవుళ్ళను తిరస్కరించటం. అల్లాహ్‌ను విశ్వసించటం.

**దివ్యఖుర్ఆన్‌లో అందుకు రుజువు ఉందా? ఉంది. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :**

لَآ إِكْرَاهَ فِى ٱلدِّينِ ۖ قَد تَّبَيَّنَ ٱلرُّشْدُ مِنَ ٱلْغَىِّ ۚ فَمَن يَكْفُرْ بِٱلطَّٰغُوتِ وَيُؤْمِنۢ بِٱللَّهِ فَقَدِ ٱسْتَمْسَكَ بِٱلْعُرْوَةِ ٱلْوُثْقَىٰ لَا ٱنفِصَامَ لَهَا ۗ وَٱللَّهُ سَمِيعٌ عَلِيمٌ ۝

**"లా ఇక్రాహ ఫిద్దీన్. ఖత్తబయ్యనుర్రుష్దు మినల్ గయ్యి. ఫమైంయ్యక్ ఫుర్ బిత్తాగూతి వ యూమిం బిల్లాహి ఫఖదిస్తమ్‌సక బిల్ ఉర్వతిల్ ఉస్‌ఖా లన్‌ఫిసామలహా వల్లాహు సమీవున్ అలీమ్."**

ధర్మం విషయంలో నిర్బంధం కానీ, బలాత్కారంగానీ లేవు. సత్యవాక్కు అసత్యవాక్కుల నుండి ప్రస్ఫుటం చెయ్యబడింది. ఇక నుండి 'తాగూత్'ను తిరస్కరించి, అల్లాహ్‌ను విశ్వసించినవాడు సుస్థిరమైన, ఎన్నటికీ విడిపోని ఆశ్రయం పొందినట్లే. (అతడు ఆశ్రయించిన) అల్లాహ్ సర్వమూ వింటాడు, సమస్తమూ తెలిసినవాడు. *(బఖరా సూరా : 256)*

**24వ ప్ర : "అల్ ఉర్వతుల్ ఉస్‌ఖా" అనే పదానికి భావం ఏమిటి?**

**జ :** తౌహీద్ వచనం **'లా ఇలాహ ఇల్లల్లాహ్'** అని దాని భావం. 'లా ఇలాహ' అనగా అన్ని బూటకపు దేవుళ్ల తిరస్కారం. 'ఇల్లల్లాహ్' అనగా నిజ ఆరాధ్య దేవుని పట్ల అంగీకారం.

**25వ ప్ర : పైన చెప్పబడిన 'తిరస్కారం, అంగీకారం' అంటే ఏమిటి అర్థం?**

**జ :** తిరస్కారం: అల్లాహ్ తప్ప (ప్రపంచంలో ఆరాధించబడే) బూటకపు దేవుళ్లందరినీ తిరస్కరించటం.

అంగీకారం: తనకు ఇతర భాగస్వాములెవరూ లేని ఒకే ఒక్కడైన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధిస్తానని ప్రకటించటం.

**26వ ప్ర : ఖుర్ఆన్ ద్వారా దీనికి ఏదయినా రుజువు చూపించండి.**

**జ :** పరమ ప్రభువు సెలవిచ్చాడు :

وَإِذْ قَالَ إِبْرَٰهِيمُ لِأَبِيهِ وَقَوْمِهِۦٓ
إِنَّنِى بَرَآءٌ مِّمَّا تَعْبُدُونَ

**"వ ఇజ్‌ఖాల ఇబ్రాహీము లిఅబీహి వ ఖౌమిహీ ఇన్ననీ బరావుమ్ మిమ్మా తాబుదూన్."**

"ఇబ్రాహీమ్ తన తండ్రికి, తన జాతివారికీ "మీరు పూజిస్తున్న వాటితో నాకు ఎలాంటి సంబంధం లేదు అని చెప్పిన ఆ సమయాన్ని జ్ఞాపకం తెచ్చుకోండి." *(జుఖ్‌రుఫ్ సూరా : 26)*

**గమనిక :** పై సూక్తి తిరస్కారానికి రుజువు.

అంగీకారానికి రుజువు చూడండి. దివ్య ఖుర్ఆన్‌లో ఇలా సెలవీయబడింది:

إِلَّا ٱلَّذِى فَطَرَنِى فَإِنَّهُۥ سَيَهْدِينِ

**"ఇల్లల్లజీ ఫతరనీ ఫఇన్నహూ సయహ్దీన్"**

నన్ను పుట్టించినవాడే నాకు సన్మార్గం కూడా చూపిస్తాడు.

*(జుఖ్‌రుఫ్ సూరా : 27)*

**27వ ప్ర : తాగూత్‌లు ఎన్ని ఉన్నాయి?**

**జ :** చాలా ఉన్నాయి. అయితే ఈ ఐదు తాగూత్‌లకు నాయకుల్లాంటివి:

(1) ఇబ్లీసు (అల్లాహ్ అతన్ని శపించుగాక!)

(2) తను ఆరాధించబడుతున్నందుకు సంతోషించేవాడు.

(3) తనను ఆరాధించమని ప్రజలను పిలిచేవాడు.

(4) తనకు అగోచర జ్ఞానం తెలుసునని బొంకేవాడు.

(5) అల్లాహ్ అవతరింపజేసిన ఆజ్ఞలకు వ్యతిరేకంగా తీర్పునిచ్చేవాడు.

**28వ ప్ర : తౌహీద్ (దేవుని ఏకత్వం)ను, రిసాలత్ (దైవదౌత్యాన్ని) మనసా వాచా నమ్మిన తర్వాత ఆచరణల్లో అన్నింటికంటే ఉత్తమమైన ఆచరణ ఏది?**

**జ :** ఐదు పూటల నమాజు ఆచరణలన్నిటిలోకెల్లా ఉత్తమ ఆచరణ, నమాజ్‌కు కొన్ని నియమాలు, మరియు అందులో కొన్ని విధులు మరియు కర్తవ్యాలు ఉన్నాయి. నమాజ్‌కు అవసరమైన పెద్ద నియమాలు ఇవి:

1. ఇస్లాం (ముస్లిం అయి ఉండటం).
2. తెలివిగల వాడు కావటం.
3. మంచీచెడులు, ధర్మాధర్మాల విచక్షణ కలవాడు.
4. వుజూతో ఉండటం.
5. ఒంటిమీద, బట్టలమీద, నమాజుచేసే చోటు పరిశుభ్రంగా ఉండాలి.
6. మర్మావయవాలను కప్పివుంచటం.
7. ఖిబ్లావైపు తిరిగి నిలబడటం.
8. నమాజును దాని నిర్ణీత వేళలో చేయటం.
9. నమాజు చేస్తున్నానని సంకల్పించుకోవటం.

**నమాజులోని విధులు పధ్నాలుగు :**

1. శక్తి ఉంటే నించొని నమాజ్ చేయటం.
2. మొదటి తక్బీర్‌తో నమాజును మొదలు పెట్టటం.
3. నమాజులో ఫాతిహా సూరా పఠించటం.
4. రుకూ చేయటం.
5. రుకూ నుంచి తలపైకెత్తటం.
6. ఏడు అవయవాల మీద సజ్దా చేయటం.
7. ప్రతి విధిని (శరీరంలోని కీళ్లన్నీ తమస్థానంలో వచ్చేవిధంగా) స్థిమితంగా నెరవేర్చటం.
8. రెండు సజ్దాల మధ్య కూర్చోవటం.
9. నమాజులోని విధులను ప్రశాంతంగా ఆచరించటం.
10. ప్రతి విధిని వరుసగా నిర్వర్తించటం.
11. చివరి తషహ్హుద్ చేయటం.
12. చివరి తషహ్హుద్ కోసం కూర్చోవటం.
13. ప్రియప్రవక్త (సల్లం) కొరకు దరూద్ సలామ్‌లు పఠించటం.
14. సలాంతో నమాజ్ ముగించటం.

**నమాజులోని తప్పనిసరి అంశాలు (వాజిబ్‌లు) ఎనిమిది:**

1. తక్బీరె ఊలా (అనగా నమాజు ప్రారంభించటానికి చెప్పే తక్బీరు) తప్ప మిగతా తక్బీర్లు చెప్పటం.

2. రుకూలో **"సుబ్‌హాన రబ్బియల్ అజీమ్"** (పవిత్రుడైన నా ప్రభువు మహోన్నతుడు) అని పలకడం.

3. **"సమిఅల్లాహు లిమన్ హమిదహ్"** (తనను స్తుతించినవాణ్ణి అల్లాహ్ విన్నాడు) అని ఇమామ్ ముక్తదీలు ఇరువురూ పలకటం.

4. **"రబ్బనా లకల్ హమ్ద్"** (ఓ మా ప్రభూ! స్తోత్రం నీకే చెల్లుతుంది) అని ఇమాము, ముక్తదీ, వ్యక్తిగతంగా నమాజు చేసుకుంటున్నవాడు ముగ్గురూ పలకటం.

5. సజ్దాలో **"సుబ్‌హాన రబ్బియల్ ఆలా"** (పవిత్రుడైన నా ప్రభువు అందరికంటే గొప్పవాడు) అని పలకటం.

6. రెండు సజ్దాల మధ్య **"రబ్బిగ్ ఫిర్‌లీ...."** (విశ్వ ప్రభువా! నన్ను క్షమించు...) మొత్తం దుఆ చదవటం.

7. మొదటి తషహ్హుద్ చేయటం.

8. మొదటి తషహ్హుద్ కోసం ప్రశాంతంగా కూర్చోవటం.

**గమనిక :** దైవప్రవక్త (సల్లం) అవలంబించిన, ఆయన ఇష్టపడ్డ పద్ధతే నిజమైన నమాజు పద్ధతి. నమాజును విధిగా ఆ ముహమ్మదీయ పద్ధతిలోనే నెరవేర్చాలి.

ఆయన ఇలా ఆదేశించారు :

**"సల్లు కమా రఐతుమూనీ ఉసల్లీ"**

మీరు నన్ను ఏవిధంగా నమాజు చేస్తున్నట్టుగా చూశారో మీరు కూడా అదే విధంగా నమాజు చేయండి.

పైన పేర్కొనబడినవి తప్ప మిగతా పనులు, పలుకులు అన్నీ సున్నతుల క్రిందికి వస్తాయి.

**29వ ప్ర : అల్లాహ్ సృష్టిరాశుల్ని చంపిన తర్వాత మళ్లీ బ్రతికిస్తాడా? వారి మంచిపనుల, చెడ్డపనుల లెక్క తీసుకుంటాడా? తనకు విధేయతను చూపినవారిని స్వర్గానికి పంపుతాడా? తనను ధిక్కరించినవారిని, తనకు సమానంగా ఇతరులను నిలబెట్టిన వారిని నరకంలో వేస్తాడా?**

**జ :** అవును.

## మొదటి రుజువు:

పరమ ప్రభువు సెలవిచ్చాడు :

زَعَمَ الَّذِينَ كَفَرُوٓا أَن لَّن يُبْعَثُوا ۚ قُلْ بَلَىٰ وَرَبِّي لَتُبْعَثُنَّ ثُمَّ لَتُنَبَّؤُنَّ بِمَا عَمِلْتُمْ ۚ وَذَٰلِكَ عَلَى اللَّهِ يَسِيرٌ

**"జఅమల్లజీన కఫరూఅన్ లైంయ్యుబ్అసూ ఖుల్ బలా వరబ్బీ లతుబ్అసున్న సుమ్మ లతునబ్బవున్న బిమా అమిల్తుమ్ వ జాలిక అలల్లాహి యసీర్."**

అవిశ్వాసులు తాము మరణించిన పిదప మళ్లీ లేపబడటం అనేది ఎంతమాత్రం జరగదు అని పెద్ద సవాలు విసిరారు. వారితో ఇలా అను, నా ప్రభువు సాక్షిగా! మీరు తప్పకుండా లేపబడతారు. తరువాత, మీరు ప్రపంచంలో ఏమేమి చేశారో అదంతా మీకు తప్పకుండా తెలియజేయటం జరుగుతుంది. ఇలా చేయటం అల్లాహ్‌కు చాలా సులభం."

*(తగాబున్ సూరా : 7)*

**రెండవ రుజువు:**

مِنْهَا خَلَقْنَاكُمْ وَفِيهَا نُعِيدُكُمْ وَمِنْهَا نُخْرِجُكُمْ تَارَةً أُخْرَىٰ ۝

**"మిన్‌హా ఖలఖ్‌నాకుమ్ వఫీహా నుయీదుకుమ్ వమిన్‌హా నుఖ్‌రిజుకుమ్ తారతన్ ఉఖ్‌రా."**

(ఈ నేల నుండే మేము మిమ్మల్ని సృష్టించాము. దానిలోకే మేము మిమ్మల్ని తిరిగి తీసుకుపోతాము. దానినుండే మిమ్మల్ని మళ్లీ వెలికి తీస్తాము).

(తాహా సూరా: 55)

గమనిక : పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇలాంటి నిదర్శనాలు ఎన్నో ఉన్నాయి. అధ్యయనం చేస్తే అవి తెలుస్తాయి.

**30వ ప్ర : అల్లాహ్ తప్ప ఇతరుల కోసం జిబహ్, (ఖుర్బానీ) చేసేవాడు ఏమవుతాడు?**

**జ :** దైవతిరస్కారి (కాఫిర్), ధర్మభ్రష్టుడు (ముర్‌తద్) అవుతాడు. అతని ఖుర్బానీ జంతుమాంసాన్ని ఉపయోగించటం ధర్మసమ్మతం కాదు. ఎందుకంటే అందులో రెండు పెద్ద ఆంక్షలున్నాయి.

(1) అది ఓ ధర్మభ్రష్టుడు చేసిన ఖుర్బానీ. ధర్మభ్రష్టుడు ఖుర్బానీ చేసింది తినకూడదు. ఈ విషయంలో ముస్లిం సముదాయం మధ్య సంపూర్ణ ఏకాభిప్రాయం ఉంది.

(2) అది అల్లాహ్ కోసం కాదు, ఇతరులకోసం జిబహ్ చేయబడింది. అల్లాహ్ దాన్ని నిషిద్ధం (హరామ్)గా ఖరారు చేశాడు.

ఆయన ఇలా సెలవిచ్చాడు :

قُل لَّآ أَجِدُ فِى مَآ أُوحِىَ إِلَىَّ مُحَرَّمًا عَلَىٰ طَاعِمٍ يَطْعَمُهُۥٓ إِلَّآ أَن يَكُونَ مَيْتَةً أَوْ دَمًا مَّسْفُوحًا أَوْ لَحْمَ خِنزِيرٍ فَإِنَّهُۥ رِجْسٌ أَوْ فِسْقًا أُهِلَّ لِغَيْرِ ٱللَّهِ بِهِۦ

**"ఖుల్లా అజిదు ఫీమా ఊహియ ఇలయ్యి ముహర్రమన్ అలా తాయిమిన్ యత్అముహూ ఇల్లా ఐంయ్యకూన మైతతన్ అవ్ దమమ్ మస్ఫూహన్ అవ్లహ్మ ఖిన్జీరిన్ ఫఇన్నహూ రిజ్సున్ అవ్ ఫిస్ఖన్ ఉహిల్ల లిగైరిల్లాహి బిహీ."**

ప్రవక్తా! వారితో ఇలా అను : నా వద్దకు వచ్చిన వహీ(అల్లాహ్ వాణి)లో తినేవాడి కొరకు ఏ వస్తువూ నిషేధించబడినట్లు నాకు కనిపించదు, చచ్చిన జంతువు, కారిన రక్తము, పందిమాంసము, ఇది అపరిశుద్ధం గనక, లేక ఫిస్ఖ్ (అపచారం), అంటే అల్లాహ్ పేరుతోగాక వేరేవారి పేరుతో జిబహ్ చెయ్యబడింది (మొదలైనవి తప్ప). *(అన్ఆమ్ సూరా: 145)*

**31వ ప్ర : షిర్క్లోని రకాలు తెలపండి?**

**జ :** చనిపోయినవారిని అవసరాలు తీర్చమని ప్రార్థించటం, సహాయంకొరకు వారి దగ్గరికి వెళ్ళడం, ఇది అసలు షిర్క్. సాధారణంగా ప్రజలు ఈ షిర్క్ చేస్తారు. మనిషి చనిపోగానే అతని కర్మల పరంపర అంతటితో ఆగిపోతుంది. ఆ తర్వాత అతను తనకు కూడా లాభం గాని నష్టంగాని చేసుకోలేడు. ఇంకొకరికి సహాయం చేయటం లేదా అల్లాహ్ సమక్షంలో సిఫారసుచేయటం అనేది చాలా దూరపుమాట. ఎవరైనా వారిని తమ గురించి అల్లాహ్ దగ్గర సిఫారసుచేయమని అడిగితే అది వారి మూర్ఖత్వం. అల్లాహ్ దగ్గర ఆయన అనుమతి లేకుండా ఎవరు సిఫారసు చేయలేరు. అల్లాహ్ను వదలి ఇతరుల్ని సిఫారసు చేయమని అడిగేవారి సిఫారసుకు అల్లాహ్ అనుమతించడు. స్వచ్ఛమైన తౌహీద్ మాత్రమే అల్లాహ్ అనుమతిని ప్రసాదించిపెడ్తుంది. ఇకపోతే షిర్క్ రెండు రకాలు :

**షిర్కె అక్బర్ (పెద్ద షిర్క్):** దీనికి పాల్పడినవాడు ఇస్లాం ధర్మంనుంచే తొలగిపోతాడు.

**షిర్కె అస్గర్ (చిన్న షిర్క్) :** దీనికి పాల్పడినవాడు ఇస్లాం ధర్మం నుంచి తొలగిపోడుగాని పాపాత్ముడౌతాడు. ఉదా. ఇతరుల మెప్పుకోసం సత్కార్యాలు చెయ్యటం.

**32వ ప్ర : నిఫాఖ్ (కాపట్యం)లోని రకాలు తెలుపండి. నిఫాఖ్ అంటే అర్థం ఏమిటి?**

జ : నిఫాఖ్ రెండు రకాలు. (1) విశ్వాసం, నమ్మకాల్లో నిఫాఖ్ (కాపట్యం), (2) ఆచరణలో కాపట్యం.

**విశ్వాసపరమైన కాపట్యం :** పవిత్ర ఖుర్‌ఆన్‌లో అనేకచోట్ల దీని గురించి ప్రస్తావించబడింది. అల్లాహ్ ఇలాంటి వారిని తప్పకుండా నరకంలోని అట్టడుగు స్థాయిలో పడవేస్తాడు.

إِنَّ الْمُنَافِقِينَ فِي الدَّرْكِ الْأَسْفَلِ مِنَ النَّارِ

**"ఇన్నల్ మునాఫిఖీన ఫిద్దర్‌కిల్ అస్‌ఫలి మినన్నార్." (సూరె నిసా:145)**

బాగా తెలుసుకోండి, కపటులు నరకంలో అట్టడుగు ప్రదేశానికి పోతారు.

**ఆచరణపరమైన కాపట్యం :**

దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు:

"ఎవడిలోనయితే నాలుగు లక్షణాలు ఉంటాయో వాడు పచ్చికపటి విషయంలో ఎలాంటి సందేహం లేదు. ఎవరిలోనయినా ఈ నాలుగు లక్షణాల్లోనుంచి ఒక లక్షణం ఉంటే దాన్ని వదలనంతవరకు అతనిలో ఒక కపట లక్షణం ఉన్నట్లు భావించబడు తుంది. ఆ నాలుగు కపట లక్షణాలు ఇవి:

(1) మాట్లాడితే అబద్ధం చెప్పటం.

(2) వాగ్దానం చేసి దానికి విరుద్ధంగా చేయటం.

(3) తగువులాటకు దిగితే తిట్ల పురాణం మొదలెట్టడం.

(4) ఏదయినా బాధ్యతను అప్పగిస్తే అందులో ద్రోహానికి పాల్పడటం.

దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు:

**కపటికి మూడు గుర్తులు ఉన్నాయి :**

1. అతను మాట్లాడితే అబద్ధం చెబుతాడు.
2. వాగ్దానం చేసి దానికి విరుద్ధంగా చేస్తాడు.
3. బాధ్యతను అప్పగిస్తే అందులో ద్రోహానికి పాల్పడతాడు.

**గమనిక:** అప్పుడప్పుడూ అసలు ఇస్లాంకు తోడుగా కూడా ఈ కాపట్యం ఉంటుంది. అదేగనక ముదిరితే అది మనిషిని-అతను నమాజ్ చేసేవాడైనా, ఉపవాసాలు పాటించేవాడైనా, అతను తాను ముస్లింనని అనుకుంటున్నాసరే; ఇస్లాం నుండి పూర్తిగా బయటికి తొలగిస్తుంది. విశ్వాసం ఈ కపట లక్షణాలను నియంత్రిస్తూ ఉంటుంది. ఏ మనిషిలోనయినా ఈ లక్షణాలన్నీ కూడా పూర్తిస్థాయిలో ఉంటే, అతన్ని

ఆ లక్షణాల నుంచి ఆపే శక్తి (ఈమాన్) కూడా అతనిలో లేకపోతే అలాంటివ్యక్తి పచ్చి మునాఫిఖ్ అవుతాడన్న విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు.

**33వ ప్ర : ఇస్లాం ధర్మపు స్థానాల్లో రెండవ స్థానం ఏది?**

జ : రెండవ స్థానం ఈమాన్ (అనగా విశ్వాసం).

**34వ ప్ర : విశ్వాసంలో ఎన్ని శాఖలు (లేక విభాగాలు) ఉన్నాయి?**

జ : విశ్వాసంలో డెబ్భైకన్నా ఎక్కువ విభాగాలున్నాయి. వాటిలో అన్నిటికంటే గొప్ప విభాగం 'లా ఇలాహ ఇల్లల్లాహ్' అని పలకటం. అన్నిటికంటే క్రింది విభాగం దారిలో నుంచి బాధాకరమైన వస్తువులను తొలగించటం. సిగ్గు కూడా విశ్వాసంలో అంతర్భాగమే.

**35వ ప్ర : విశ్వాసంలో మొత్తం ఎన్ని ప్రధానాంశాలు ఉన్నాయి?**

జ : విశ్వాసంలో మొత్తం 6 ప్రధానాంశాలున్నాయి, అవి:

1. అల్లాహ్‌ను విశ్వసించటం. 2. ఆయన దూతలను విశ్వసించటం. 3. ఆయన గ్రంథాలను విశ్వసించటం. 4. ఆయన ప్రవక్తలను విశ్వసించటం. 5. పరలోక దినాన్ని విశ్వసించటం. 6. మంచీ చెడుల అదృష్టాన్ని విశ్వసించటం.

**36వ ప్ర : ఇస్లాం ధర్మపు స్థానాల్లో మూడవ స్థానం ఏది?**

జ : మూడవ స్థానం ఇహ్సాన్. దీనిలో ఒకే ఒక ప్రధానాంశం ఉంది. అదేమిటంటే అల్లాహ్‌ను చూస్తున్నామనే భావంతో ఆరాధించటం లేక మనం ఆయన్ని చూడలేకపోయినా కనీసం ఆయనైనా మనల్ని చూస్తున్నాడనే భావంతో ఆయన్ని ఆరాధించటం.

**37వ ప్ర : ప్రళయదినాన తిరిగి బ్రతికించబడిన తర్వాత ప్రజల కర్మల లెక్క తీసుకో బడుతుందా? వారికి ప్రతిఫలం ఇవ్వబడుతుందా?**

జ : అవును. వారి కర్మల లెక్క తీసుకోవటం జరుగుతుంది. ఆ తర్వాత దానికి అనుగుణంగా వారికి ప్రతిఫలాలు కూడా ఇవ్వబడతాయి. దివ్య ఖుర్‌ఆన్‌లో అందుకు రుజువు ఉంది.

لِيَجْزِيَ الَّذِينَ أَسَاءُوا بِمَا عَمِلُوا وَيَجْزِيَ الَّذِينَ أَحْسَنُوا بِالْحُسْنَى

**"లియజ్‌జియల్లజీన అసావూ బిమా అమిలూ వయజ్‌జియల్లజీన అహ్సనూ బిల్‌హుస్‌నా."**

చెడు చేసేవారికి అల్లాహ్ వారి కర్మలకు ప్రతిఫలం ఇచ్చేందుకు, సదాచరణ వైఖరి అవలంబించినవారికి మంచి ప్రతిఫలం ప్రసాదించేందుకు."

*(నజ్మ్ సూరా : 31)*

**38వ ప్ర : ప్రళయదినాన మానవులు తిరిగి బ్రతికించబడతారనే విషయాన్ని నమ్మని వాడు ఏమవుతాడు?**

జ : దైవతిరస్కారి అవుతాడు. ఖుర్ఆన్ ద్వారా కూడా ఆ విషయమే రుజువు అవుతోంది.

زَعَمَ الَّذِيْنَ كَفَرُوْٓا اَنْ لَّنْ يُّبْعَثُوْا ۭ قُلْ بَلٰى وَرَبِّيْ لَتُبْعَثُنَّ ثُمَّ لَتُنَبَّؤُنَّ بِمَا عَمِلْتُمْ ۭ وَذٰلِكَ عَلَي اللّٰهِ يَسِيْرٌ

**జఅమల్లజీన కఫరూ అన్ లైం య్యుబ్అసూ ఖుల్ బలా వ రబ్బీ లతుబ్అసున్న సుమ్మ లతునబ్బివున్న బిమా అమిల్తుమ్ వ జాలిక అలల్లాహి యసీర్.**

అవిశ్వాసులు తాము మరణించిన పిదప మళ్లీ లేపబడటం అనేది ఎంత మాత్రం జరగదు అని పెద్ద సవాలు విసిరారు. వారితో ఇలా అను, "నా ప్రభువు సాక్షిగా! మీరు తప్పకుండా లేపబడతారు. తరువాత, మీరు (ప్రపంచంలో) ఏమేమి చేశారో అదంతా మీకు తప్పకుండా తెలియజేయడం జరుగుతుంది. ఇలా చేయటం అల్లాహ్‌కు చాలా సులభం."

(తగాబున్ సూరా :7)

**39వ ప్ర : ఒకే అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించమని ఆదేశిస్తూ, తాగూత్‌కు దూరంగా ఉండమని ప్రబోధించే ప్రవక్త ఒక్కడు కూడా పంపబడని సమాజం ఏదైనా ఉందా?**

జ : లేదు, అలాంటి సమాజం ఒక్కటి కూడా లేదు. అల్లాహ్ ప్రతి సమాజం లోనూ ప్రవక్తల్ని పంపాడు. అందుకు రుజువు దివ్య ఖుర్ఆన్‌లోని ఈ సూక్తి:

وَلَقَدْ بَعَثْنَا فِيْ كُلِّ اُمَّةٍ رَّسُوْلًا اَنِ اعْبُدُوا اللّٰهَ وَاجْتَنِبُوا الطَّاغُوْتَ

**"వలఖద్ బఅస్‌నా ఫీ కుల్లి ఉమ్మతిర్రసూలన్ అనీబుదుల్లాహ వజ్‌తనిబుత్తాగూత్"**

మేము ప్రతి జాతిలోనూ ఒక ప్రవక్తను ప్రభవింపజేశాము. అతని ద్వారా అందరికీ ఇలా హెచ్చరిక చేశాము. అల్లాహ్‌ను ఆరాధించండి. మిథ్యా దైవాల ఆరాధనకు దూరంగా ఉండండి. *(నహ్ల్ సూరా : 36)*

**40వ ప్ర : తౌహీద్‌లోని రకాలు ఏవో తెలుపండి?**

జ : తౌహీద్ మూడు రకాలు.

**తౌహీదె రుబూబియ్యత్:**

మక్కా, అరబ్బుల్లోని ధర్మతిరస్కారులు కూడా ఈ రకపు తౌహీద్‌ను అంగీకరించేవారు. దివ్య ఖుర్‌ఆన్‌లో ఈ విషయం ఈ విధంగా తెలియజేయబడింది:

قُلْ مَنْ يَّرْزُقُكُمْ مِّنَ السَّمَآءِ وَ الْاَرْضِ اَمَّنْ يَّمْلِكُ السَّمْعَ وَالْاَبْصَارَ وَمَنْ يُّخْرِجُ الْحَيَّ
مِنَ الْمَيِّتِ وَيُخْرِجُ الْمَيِّتَ مِنَ الْحَيِّ وَمَنْ يُّدَبِّرُ الْاَمْرَ ؕ فَسَيَقُوْلُوْنَ اللّٰهُ ۚ فَقُلْ اَفَلَا تَتَّقُوْنَ ۝

**ఖుల్ మైంయ్యర్‌జుఖుకుమ్ మినస్సమాయి వల్ అర్జి అమ్మైంయమ్‌లికుస్సమ్‌అ వల్ అబ్‌సార వమైం యుఖ్‌రిజుల్ హయ్యు మినల్ మయ్యితి వయుఖ్‌రిజుల్ మయ్యిత మినల్ హయ్యి వమైం యుదబ్బిరుల్ అమ్ర ఫసయఖూలూనల్లాహ్. ఫఖుల్ అఫలా తత్తఖూన్.**

వారిని అడుగు : ఆకాశం నుండీ భూమి నుండీ మీకు ఉపాధినిచ్చేవాడు ఎవడు? వినేశక్తీ చూసే శక్తీ ఎవడి అధీనంలో ఉన్నాయి? ప్రాణంలేని దానినుండి ప్రాణమున్న దానినీ, ప్రాణమున్న దానినుండి ప్రాణములేని దానినీ వెలికితీసేవాడు ఎవడు? ఈ విశ్వవ్యవస్థను నడుపుతున్నవాడు ఎవడు? వారు 'అల్లాహ్' అని తప్పకుండా అంటారు. ఇలా అను : "అలాంటప్పుడు మీరు (సత్యానికి వ్యతిరేకంగా నడవటం) మానుకోరేమిటి?" (యూనుస్-31)

**తౌహీదె ఉలూహియ్యత్ :**

సృష్టిరాశులన్నీ తమ ఆరాధనలన్నింటిని స్వచ్ఛంగా, పూర్తిగా కేవలం ఒకే ఒక్క అల్లాహ్ కోసం అంకితం చేయటం.

అరబీ భాషలో ఎవరినయితే ఆరాధించటానికి సంకల్పించటం జరుగుతుందో అతన్ని "ఇలాహ్" అంటారు. అరబ్బులు సృష్టిరాశులన్నిటికీ ఇలాహ్ 'అల్లాహ్' మాత్రమే అని కూడా అనేవారు. కాని దాంతోపాటు ఇతరులను కూడా 'ఇలాహ్'గా భావించేవారు. ఉదా : పుణ్యాత్ముల్ని, అల్లాహ్ దూతల్ని మొదలగువారిని. అల్లాహ్ వారిని ఇష్టపడతాడు కనుక వారు ఆయన దగ్గర మా గురించి సిఫారసు చేస్తారు అని అనేవారు.

**తౌహీదె సిఫాత్ :**

తౌహీదె సిఫాత్ లేకుండా తౌహీదె రుబూబియ్యత్, తౌహీదె ఉలూహియ్యత్ ఉండదు. తౌహీదె సిఫాత్‌ను నమ్మటం చాలా అవసరం.

**41వ ప్ర : అల్లాహ్ నన్ను ఏదయినా చేయమని ఆజ్ఞాపిస్తే అప్పుడు నేను తప్పకుండా చేయవలసిన పనులేమిటి?**

జ : అప్పుడు మీరు తప్పకుండా ఏడు పనులు చేయాలి.

1) ముందుగా చేయవలసిన పని గురించి తెలుసుకోవాలి. 2) ఆ పనిచేయటం పట్ల ఇష్టాన్ని వ్యక్తం చేయాలి. 3) ఆ పని చేస్తానని దృఢంగా నిశ్చయించుకోవాలి. 4) దానిని ఆచరించాలి. 5) పనిచేసే తీరు షరీఅత్‌కు అనుగుణంగా ఉండాలి. పుణ్యఫలాపేక్షతో పనిచేయాలి. 6) ఆచరణల్ని వృధా చేసే విషయాలకు దూరంగా ఉండాలి. 7) ఆ పనిమీద స్థయిర్యంగా నిలబడాలి.

**42వ ప్ర : అల్లాహ్ తనను తౌహీద్ ఆచరించమని ఆదేశించాడని మనిషికి తెలిసిందను కోండి. అప్పుడు అతను పైన చెప్పిన పనుల్ని తన ఆచరణకు ఎలా అన్వయించుకోవాలో చెప్పండి?**

**జ : మొదటి పని:**

**విద్య :** చాలామంది ప్రజలకు తౌహీద్ సత్యమని, షిర్క్ అసత్యమని తెలుసు. అయినా వారు దాన్ని నిర్లక్ష్యం చేస్తారు. దాని గురించి ఎవరినీ అడిగి తెలుసుకోరు. అల్లాహ్ వడ్డీని నిషేధించాడనీ, వ్యాపార లావాదేవీలను సమ్మతించాడని కూడా వారికి తెలుసు. అయినా వారు దాని గురించి ఎవరినీ అడిగి తెలుసుకోరు.

**రెండో పని:**

అల్లాహ్ అవతరింపజేసిన దానిని (అనగా ఖుర్ఆన్, హదీసులను) అభిమానించటం ఆయనకు ఇష్టంలేని వాటిని తిరస్కరించటం (కుఫ్ర్).

చాలామంది దైవప్రవక్త (సల్లం)ను అభిమానించరు. పైగా ఆయన మీద క్రోధాన్ని, అక్కసును దాచుకొని ఉంటారు. ఆయన ప్రబోధనలు అల్లాహ్ అవతరింపజేసినవేనని వారికి తెలుసు. అయినా వారు వాటిని ద్వేషిస్తారు.

**మూడోపని:**

ఏదయినా పనిచేయటానికి ముందు దృఢంగా నిశ్చయించుకోవటం : చాలామంది తాము తప్పకుండా చేయవలసిన పని తెలిసికూడా దాన్ని చేయాలని దృఢంగా నిశ్చయించుకోరు. దానివల్ల తమ ప్రాపంచిక ప్రయోజనాలు ఏవయినా చేజారిపోతాయేమోనని భయపడతారు.

**నాల్గవ పని:**

ఆచరణ : చాలామంది ఆచరణ చేద్దామని దృఢంగా నిశ్చయించుకున్న తర్వాత కూడా తమ పూర్వీకులు, పెద్దలు ఆ ఆచరణ చేసేవారు కాదని తెలియగానే ఆచరణ చేయకుండా వదలిపెడతారు.

**ఐదవ పని :**

ఆచరణ స్వచ్ఛంగా, సరిగ్గా ఉండాలి : చేయబడే ఆచరణల్లో చాలా ఆచరణలు

కేవలం దైవప్రసన్నత కోసం చేయబడినవై ఉండవు. ఒకవేళ దైవప్రసన్నత కోసం చేయబడినా వాటి పని తీరు సరిగ్గా ఉండదు.

**ఆరవ పని :**

ఆచరణలను నాశనం చేసే పనులకు దూరంగా ఉండటం. సజ్జనులైన దాసులు ఆచరణలు నాశనం అవటానికి చాలా భయపడతారు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

اَنْ تَحْبَطَ اَعْمَالُكُمْ وَاَنْتُمْ لَا تَشْعُرُوْنَ

**"అన్ తహ్బత ఆమాలుకుమ్ వ అన్తుమ్ లాతష్వురూన్"**

– మీకు తెలియకుండానే మీ ఆచరణలు నాశనం కావచ్చు.

(హుజురాత్ సూరా : 2)

**గమనిక :** ప్రస్తుత కాలంలో చాలామంది ఈ విషయాన్ని పట్టించుకోవటం లేదు.

**ఏడవ పని :**

స్థయిర్యం, నిలకడ : సత్యం మీద నిలకడగా ఉండటం, దుష్పరిణామాలకు భయపడటం. ఇది కూడా పుణ్యాత్ములు భయపడే పెద్ద పనుల్లోనిదే.

**43వ ప్ర : 'కుఫ్ర్'కు అర్థం, అందులోని రకాలు తెలుపండి?**

**జ :** 1) కుఫ్రె అక్బర్ (పెద్ద కుఫ్ర్) 2) కుఫ్రె అస్గర్ (చిన్న కుఫ్ర్)

మనిషిని ఇస్లాం ధర్మం నుంచి వైదొలగించే కుఫ్ర్ ఐదు రకాలు.

అందులో మొదటి పెద్దరకంలో మళ్లీ ఐదు రకాలున్నాయి.

**మొదటి రకం :** ధిక్కరిస్తూ కుఫ్ర్‌కు పాల్పడటం. అల్లాహ్ ఇలా అంటున్నాడు:

وَمَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا
اَوْ كَذَّبَ بِاٰيٰتِهٖ ؕ اِنَّهٗ لَا يُفْلِحُ الظّٰلِمُوْنَ

**"వ మన్ అజ్లము మిమ్మనిఫ్తరా అలల్లాహి కజిబన్ అవ్ కజ్జబ బి ఆయాతిహీ ఇన్నహూ లా యుఫ్లిహుజ్జాలిమూన్."**

అల్లాహ్‌పై బూటకపు అభాండాలు వేసేవాడికంటే లేదా అల్లాహ్ సూచనలు అసత్యాలని తిరస్కరించేవాడికంటే పరమ దుర్మార్గుడు ఎవడుంటాడు? నిశ్చయంగా అటువంటి దుర్మార్గులు ఎన్నటికీ సాఫల్యం పొందలేరు.

*(అన్ ఆమ్ సూరా : 21)*

**రెండవ రకం :**

సత్యమని ధృవీకరిస్తూనే గర్వం, అహంకారం మూలంగా కుఫ్ర్‌కు పాల్పడటం. అందుకు రుజువు దివ్య ఖుర్‌ఆన్‌లోని ఈ సూక్తి :

وَإِذْ قُلْنَا لِلْمَلَٰٓئِكَةِ ٱسْجُدُوا۟ لِءَادَمَ فَسَجَدُوٓا۟ إِلَّآ إِبْلِيسَ أَبَىٰ وَٱسْتَكْبَرَ وَكَانَ مِنَ ٱلْكَٰفِرِينَ

**"వ ఇజ్ ఖుల్‌నా లిల్ మలాయికతిస్‌జుదూ లిఆదమ ఫసజదూ ఇల్లా ఇబ్‌లీస అబా వస్తగ్‌బర వకాన మినల్ కాఫిరీన్."**

ఇబ్లీసు తప్ప అందరూ సజ్దా చేశారు. వాడు నిరాకరించాడు. కాఫిరుల్లో కలిసిపోయాడు. (బఖర సూరా : 34)

**మూడవ రకం :**

సందేహపూరితమైన కుఫ్ర్ అనగా సందేహంతోనో లేక దురనుమానంతోనో కుఫ్ర్‌కు పాల్పడటం. అందుకు రుజువు ఈ దైవసూక్తి:

وَدَخَلَ جَنَّتَهُۥ وَهُوَ ظَالِمٌ لِّنَفْسِهِۦ قَالَ مَآ أَظُنُّ أَن تَبِيدَ هَٰذِهِۦٓ أَبَدًا ۝
وَمَآ أَظُنُّ ٱلسَّاعَةَ قَآئِمَةً وَلَئِن رُّدِدتُّ إِلَىٰ رَبِّى لَأَجِدَنَّ خَيْرًا مِّنْهَا مُنقَلَبًا ۝
قَالَ لَهُۥ صَاحِبُهُۥ وَهُوَ يُحَاوِرُهُۥٓ أَكَفَرْتَ بِٱلَّذِى
خَلَقَكَ مِن تُرَابٍ ثُمَّ مِن نُّطْفَةٍ ثُمَّ سَوَّىٰكَ رَجُلًا ۝

**"వదఖల జన్నతహూ వహువ జాలిముల్లినఫ్‌సిహీ ఖాల మా అజున్ను అన్ తబీద హాజిహీ అబదన్ వమా అజున్నుస్సాఅత ఖాయిమతన్ వలయిర్రుదిత్తు ఇలా రబ్బీ లఅజిదన్న ఖైరన్ మిన్‌హా మున్‌ఖలబన్ ఖాల లహూ సాహిబుహూ వహువ యుహావిరుహూ అకఫర్‌త బిల్లజీ ఖలఖక మిన్ తురాబిన్ సుమ్మ మిన్నుత్‌ఫతిన్ సుమ్మ సవ్వాక రజులా"**

"తర్వాత అతడు తన తోటలోకి ప్రవేశించాడు; తన ఆత్మకు అన్యాయం చేసుకున్నవాడై ఇలా ప్రకటించాడు : ఏనాటికైనా ఈ సంపద నశిస్తుందని నేను భావించటం లేదు. ఎప్పటికైనా ప్రళయఘడియ వస్తుందనే నమ్మకం కూడా నాకు లేదు. అయినప్పటికీ, ఒకవేళ ఎప్పుడైనా నేను నా ప్రభువు సన్నిధికి మరలింపబడినట్లయితే తప్పకుండా దీనికంటే మహోజ్వలమైన స్థానాన్ని పొందుతాను."

అప్పుడు అతని పొరుగువాడు మాట్లాడుతూ అతనితో ఇలా అన్నాడు :
"నిన్ను మట్టితోనూ తర్వాత వీర్య బిందువుతోనూ పుట్టించి ఒక సంపూర్ణ మానవునిగా తీర్చిదిద్దిన ఆయనను నీవు తిరస్కరిస్తున్నావా?"
(సూరె కహఫ్:37)

**నాల్గవ రకం :**

నిర్లక్ష్యం చేస్తూ కుఫ్రుకు పాల్పడటం.

అందుకు దివ్య ఖుర్ఆన్ సూక్తి నిదర్శనం.

وَالَّذِينَ كَفَرُوا عَمَّا أُنذِرُوا مُعْرِضُونَ

**"వల్లజీన కఫరూ అమ్మా ఉన్‌జిరూ మూరిజూన్"**

కుఫ్ చేసినవారు తమను దేని గురించయితే హెచ్చరించటం జరుగుతున్నదో దానిని నిర్లక్ష్యం చేస్తున్నారు. (అహ్‌ఖాఫ్:3)

**ఐదో రకం:**

కాపట్యంతో కుఫ్రుకు పాల్పడటం. దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు :

ذَٰلِكَ بِأَنَّهُمْ آمَنُوا ثُمَّ كَفَرُوا فَطُبِعَ عَلَىٰ قُلُوبِهِمْ فَهُمْ لَا يَفْقَهُونَ

**"జాలిక బిఅన్నహుమ్ ఆమనూ సుమ్మ కఫరూ ఫతుబిఅ అలా ఖులూబిహిమ్ ఫహుమ్ లా యఫ్ఖహూన్."**

దీనికంతటికీ కారణం, వారు విశ్వసించిన తర్వాత తిరస్కరించటమే. అందుకని వారి హృదయాలపై ముద్ర వేయబడింది; ఇక వారు దీనిని అర్థం చేసుకోరు. (మునాఫిఖూన్ సూరా : 3)

కుఫ్రులోని పెద్ద రకాల్లో రెండవ రకం:

కుఫ్రె అస్‌గర్‌కు మొదటి రుజువు :

కుఫ్రె అస్‌గర్ మూలంగా మనిషి ఇస్లాం పరిధుల నుండి వైదొలగిపోడు. అందుకు రుజువు పవిత్ర ఖుర్ఆన్‌లోని ఈ సూక్తి :

وَضَرَبَ اللَّهُ مَثَلًا قَرْيَةً كَانَتْ آمِنَةً مُّطْمَئِنَّةً يَأْتِيهَا
رِزْقُهَا رَغَدًا مِّن كُلِّ مَكَانٍ فَكَفَرَتْ بِأَنْعُمِ اللَّهِ فَأَذَاقَهَا اللَّهُ

لِبَاسَ الْجُوْعِ وَالْخَوْفِ بِمَا كَانُوْا يَصْنَعُوْنَ

**"వ జరబల్లాహు మసలన్ ఖర్‌యతన్ కానత్ ఆమినతమ్ ముత్‌మయిన్నతైం య్యాతీహా రిజ్‌ఖుహా రగదమ్ మిన్‌కుల్లి మకానిన్ ఫకఫరత్ బిఅన్‌వు మిల్లాహి ఫఅజాఖహల్లాహు లిబాసల్ జూయి వల్ ఖౌఫి బిమాకానూ యస్‌నవూన్.**

అల్లాహ్ ఒక జనపదానికి సంబంధించిన ఉదాహరణ ఇస్తున్నాడు : ఆ జనపదం శాంతిమయమూ సంతృప్తికరమూ అయిన జీవితాన్ని గడుపుతూ ఉండేది. ప్రతి వైపునుండీ దానికి ఆహారం పుష్కలంగా చేరుతూ ఉండేది. అప్పుడు అది అల్లాహ్ కానుకలకు కృతఘ్నత చూపటం ప్రారంభించింది. అప్పుడు అల్లాహ్ దాని పౌరులకు వారి అకృత్యాల రుచిని చూపాడు. *(నహ్ల్ సూరా : 112)*

**రెండో రుజువు :**

కరుణామయుడైన ప్రభువు ఇలా సెలవిస్తున్నాడు :

إِنَّ الْإِنْسَانَ لَظَلُوْمٌ كَفَّارٌ

**"ఇన్నల్ ఇన్‌సాన లజలూమున్ కఫ్ఫార్."**

"నిజంగా మానవుడు నీతి లేనివాడు,.కృతఘ్నుడు." (సూరె ఇబ్రాహీమ్:34)

**44వ ప్ర : షిర్క్ అనగా నేమి? దాని రకాలు ఏవి?**

**జ :** నిశ్చయంగా షిర్క్ తౌహీద్‌కు వ్యతిరేకమైనదని తెలుసుకోండి. షిర్క్‌లో మూడు రకాలున్నాయి.

1. షిర్కె అక్బర్ (పెద్ద షిర్క్) 2. షిర్కె అస్‌గర్ (చిన్న షిర్క్) 3. షిర్కె ఖఫీ (గుప్తంగా ఉండే షిర్క్)

**షిర్కె అక్బర్ :** ఇందులో మొత్తం నాలుగు రకాలున్నాయి.

**మొదటి రకం :** పిలుపు, ప్రార్థనల్లో షిర్క్ చేయడం.

దివ్యఖుర్‌ఆన్‌లోని ఈ సూక్తి ద్వారా అందుకు రుజువు లభిస్తుంది.

فَإِذَا رَكِبُوْا فِي الْفُلْكِ دَعَوُا اللّٰهَ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ ۚ
فَلَمَّا نَجّٰهُمْ إِلَى الْبَرِّ إِذَا هُمْ يُشْرِكُوْنَ.

**"ఫ ఇజా రకిబూ ఫిల్‌ఫుల్‌కి దఅవుల్లాహ ముఖ్‌లిసీన లహుద్దీన్. ఫలమ్మా నజ్జాహుమ్ ఇలల్ బర్రి ఇజాహుమ్ యుష్రికూన్."**

వారు పడవలోకి ఎక్కినప్పుడు తమ ధర్మాన్ని అల్లాహ్‌కే ప్రత్యేకించుకొని ఆయన్ని వేడుకుంటారు. తరువాత ఆయన వారిని రక్షించి నేలపైకి తీసుకు రాగానే అకస్మాత్తుగా వారు బహుదైవారాధన చేయటం ప్రారంభిస్తారు. (అన్ కబూత్ సూరా : 65)

**రెండవ రకం :**

నిశ్చయం, సంకల్పం, ఆలోచనల్లో షిర్క్ చేయడం.

ఖుర్‌ఆన్ గ్రంథంలో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు :

مَنْ كَانَ يُرِيْدُ الْحَيٰوةَ الدُّنْيَا وَزِيْنَتَهَا نُوَفِّ اِلَيْهِمْ اَعْمَالَهُمْ فِيْهَا وَهُمْ
فِيْهَا لَا يُبْخَسُوْنَ ۝ اُولٰٓئِكَ الَّذِيْنَ لَيْسَ لَهُمْ فِي الْاٰخِرَةِ اِلَّا النَّارُ ۖ
وَحَبِطَ مَا صَنَعُوْا فِيْهَا وَبٰطِلٌ مَّا كَانُوْا يَعْمَلُوْنَ

**"మన్ కాన యురీదుల్ హయాతద్దున్‌యా వజీనతహా నువఫ్ఫి ఇలైహిమ్ ఆమాలహుమ్ ఫీహా వహుమ్ ఫీహా లా యుబ్‌ఖసూన్. ఉలాయికల్లజీన లైస లహుమ్ ఫిల్ ఆఖిరతి ఇల్లన్నారు వహబిత మా సనవూ ఫీహా వ బాతిలుమ్ మాకానూ యామలూన్."**

కేవలం ఈ ప్రాపంచిక జీవితాన్నీ, దాని ఆకర్షకాలనూ కోరుకునేవారు చేసిన పనులకు పూర్తి ప్రతిఫలాన్ని మేము వారికి ఇక్కడనే ఇచ్చేస్తాము. అందులో వారికి తక్కువ చేయటం అనేది జరగదు. అయితే పరలోకంలో అటువంటి వారికి అగ్ని తప్ప మరేమీ ఉండదు. (అక్కడ తెలిసిపోతుంది) వారు ప్రపంచంలో చేసినదంతా మట్టిలో కలిసిపోయింది అనీ, వారు చేసినదంతా కేవలం మిథ్య అని. *(హూద్ సూరా : 15, 16)*

**మూడో రకం :**

విధేయతలో షిర్క్ చేయటం.

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

اِتَّخَذُوْٓا اَحْبَارَهُمْ وَرُهْبَانَهُمْ اَرْبَابًا مِّنْ دُوْنِ اللّٰهِ وَالْمَسِيْحَ ابْنَ مَرْيَمَ ۚ
وَمَآ اُمِرُوْٓا اِلَّا لِيَعْبُدُوْٓا اِلٰهًا وَّاحِدًا ۚ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۗ سُبْحٰنَهٗ عَمَّا يُشْرِكُوْنَ ۝

**"ఇత్తఖజూ అహ్‌బారహుమ్ వ రుహ్‌బానహుమ్ అర్‌బాబమ్ మిన్‌దూని ల్లాహి వల్ మసీహబ్‌న మర్‌యమ వమా ఉమిరూ ఇల్లా లియాబుదూ ఇలాహన్ వాహిదన్ లా ఇలాహ ఇల్లాహువ సుబ్‌హానహూ అమ్మా యుష్‌రికూన్."**

వారు అల్లాహ్‌ను కాదని తమ పండితులను, తమ సన్యాసులను తమ ప్రభువులుగా చేసుకున్నారు. ఇంకా ఇదేవిధంగా మర్యమ్ కుమారుడైన మసీహ్‌ను కూడా. వాస్తవానికి ఒకే దేవుని దాస్యం తప్ప మరెవరి దాస్యాన్నీ చేసే ఆజ్ఞ వారికి ఇవ్వబడలేదు. ఆయన తప్ప ఆరాధనకు అర్హుడైన వాడెవడూ లేదు. ఆయన పరిశుద్ధుడు. వారు అనే షిర్క్ మాటలకు అతీతుడు. *(తౌబా సూరా : 31)*

**నాల్గవ రకం :**

దేవుని పట్ల అభిమానంలో మరెవరికైనా భాగం కల్పించటం.

అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు :

وَمِنَ النَّاسِ مَنْ يَّتَّخِذُ مِنْ دُوْنِ اللّٰهِ اَنْدَادًا يُّحِبُّوْنَهُمْ كَحُبِّ اللّٰهِ ؕ وَالَّذِيْنَ اٰمَنُوْۤا اَشَدُّ حُبًّا لِّلّٰهِ ؕ وَلَوْ يَرَى الَّذِيْنَ ظَلَمُوْۤا اِذْ يَرَوْنَ الْعَذَابَ ۙ اَنَّ الْقُوَّةَ لِلّٰهِ جَمِيْعًا ۙ وَّاَنَّ اللّٰهَ شَدِيْدُ الْعَذَابِ

**"వమినన్నాసి మైంయ్యత్తఖిజు మిన్‌దూనిల్లాహి అన్‌దా దైంయ్యుహిబ్బూనహుమ్ కహుబ్బిల్లాహి వల్లజీన ఆమనూ అషద్దు హుబ్బల్లిల్లాహి వలౌ యరల్లజీన జలమూ ఇజ్ యరౌనల్ అజాబ అన్నల్ ఖువ్వత లిల్లాహి జమీఅన్ వఅన్నల్లాహ షదీదుల్ అజాబ్."**

ప్రజల్లో కొందరు అల్లాహ్‌ను కాదని ఇతరులను ఆయనకు సమానులుగా, ప్రత్యర్థులుగా భావిస్తారు. వారు అల్లాహ్ పట్ల కలిగి ఉండవలసిన ప్రేమతో వారిని ప్రేమిస్తారు – కాని విశ్వాసులు అన్నిటికంటే అధికంగా అల్లాహ్‌నే ప్రేమిస్తారు – సర్వశక్తులూ, సర్వాధికారాలూ అల్లాహ్ గుప్పెట్లో ఉన్నాయని, ఇంకా శిక్షించటంలో కూడా ఆయన చాలా కఠినుడు అనీ ఈ దుర్మార్గులకు, మున్ముందు ఘోరశిక్షను ప్రత్యక్షంగా చూసిన తర్వాత బోధపడే బదులు, ఇప్పుడే బోధపడితే ఎంత బాగుంటుంది?! (సూరె బఖర–165)

**షిర్కె అస్గర్ (చిన్న షిర్క్) :**

ఉదా : పరుల మెప్పుకోసం సత్కార్యాలు చేయటం మొదలగునవి.

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

فَمَن كَانَ يَرْجُوا لِقَاءَ رَبِّهِ فَلْيَعْمَلْ عَمَلًا صَالِحًا وَلَا يُشْرِكْ بِعِبَادَةِ رَبِّهِ أَحَدًا

**"ఫమన్ కాన యర్జూ లిఖాఅ రబ్బిహీ ఫల్‌యామల్ అమలన్ సాలిహన్ వలా యుష్‌రిక్ బిఇబాదతి రబ్బిహీ అహదా."**

తన ప్రభువును కలుసుకోవాలని ఆశించేవాడు సత్కార్యాలు చేయాలి. ఆరాధనలో తన ప్రభువుతోపాటు మరెవ్వరినీ చేర్చకూడదు.

*(కహఫ్ సూరా : 110)*

**షిర్క్ ఖఫీ (గుప్త షిర్క్) :**

ఇందుకు రుజువు ముహమ్మద్ (సల్లం) గారి ఈ ప్రవచనం:

﴿الشرك في هذه الأمة أخفى من دبيب النمل
على الصفاة السوداء في ظلمة الليل﴾

**"అష్షిర్కు ఫీ హాజిహిల్ ఉమ్మతి అఖ్ఫా మిన్ రబీబిన్నమ్‌లి అలస్సఫాతి స్సౌదాయి ఫీ జుల్‌మతిల్లైలి."**

ఈ సముదాయంలోకి షిర్క్ రేచీకటిలో నల్లని రాయిమీద నడిచే చీమకన్నా గోప్యంగా వస్తుంది.

**45వ ప్ర : ఖజా – ఖదర్‌ల మధ్య భేదాన్ని వివరించండి.**

**జ :** ఖదర్ : ఇది ఖదర అనే అరబీ పదానికి ధాతువు. ఇది తఖ్‌దీర్ అనే అర్థంలో కూడా వాడబడింది. తఖ్‌దీర్ అనగా వివరించటం, విశదీకరించటం అని అర్థం. తర్వాత విశ్వం ఉనికిలోకి రాకముందు విశ్వాన్ని కూడా 'తఖ్‌దీర్' అని వ్యవహరించటం జరిగింది.

ఖజా : 'అయిపో' అన్న ఆదేశంలో ఇది వాడబడింది. ధార్మిక, షరీఅత్‌పరమైన ఆదేశాల కోసం ఈ పదం వాడబడుతుంది. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

ثُمَّ لَا يَجِدُوا فِي أَنفُسِهِمْ حَرَجًا مِّمَّا قَضَيْتَ

**"సుమ్మ లా యజిదూ ఫీ అన్‌ఫుసిహిమ్ హరజమ్ మిమ్మా ఖజైత"**

(నీవు ఏ నిర్ణయం చేసినా దానిని గురించి వారి మనసుల్లో కూడా ఏమాత్రం

సంకోచం లేకుండా దానిని యథాతథంగా శిరసావహించనంతవరకు....)

*(నిసా సూరా : 65)*

ఖజా : ఏదయినా పని ముగియటాన్ని కూడా ఖజా అంటారు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

**"ఫ ఇజా ఖుజియతిస్సలాహ్"** فَإِذَا قُضِيَتِ الصَّلٰوةُ

(తర్వాత నమాజ్ ముగియగానే....) (జుముఅహ్ సూరా : 10)

ఖజా : ఏదయినా పని చేయటాన్ని కూడా ఖజా అంటారు. అల్లాహ్ సెలవు:

**"ఫఖ్జి మా అంత ఖాజిన్"** ".... فَاقْضِ مَآ اَنْتَ قَاضٍ

నీవు చేయదలచుకున్నది చేయి..." (తాహా సూరా : 72)

ఖజా : ప్రకటన, ముందస్తు కబురు కోసం కూడా ఈ పదం వాడబడుతుంది. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

وَنَادَوْا يٰمٰلِكُ لِيَقْضِ عَلَيْنَا رَبُّكَ

**"వ నాదౌ యా మాలికు లియఖ్జి అలైనా రబ్బుక"**

అప్పుడు వారు (నరకవాసులు నరక ద్వారపాలకునితో) "ఓ మాలిక్! నీ ప్రభువు మమ్మల్ని ముగించేస్తే బాగుండు" అని అంటారు.

*(జుఖ్రుఫ్ : 77)*

ఖజా : దైవశిక్ష కోసం కూడా ఈ పదం ఉపయోగించబడుతుంది.

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

**"ఖుజియల్ అమ్ర్"** قُضِيَ الْاَمْرُ

"పని అంతమైపోయింది (అనగా అవిశ్వాసులందర్నీ నీటి ముంపుకు గురిచేయటం జరిగింది." *(హూద్ సూరా : 44)*

ఖజా : ఖజా అనే పదం ఏదైనా విషయం సంపూర్ణమైందని చెప్పడానికి కూడా ఉపయోగిస్తారు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

وَلَا تَعْجَلْ بِالْقُرْاٰنِ مِنْ قَبْلِ اَنْ يُّقْضٰٓى اِلَيْكَ وَحْيُهٗ

**"వలా తాజల్ బిల్ ఖుర్అని మిన్ ఖబ్లి ఐంయ్యుఖ్జా ఇలైక వహ్యుహూ"**

"చూడు, ఖుర్ఆన్ చదవటంలో తొందరపడకు, నీ వైపుకు దాని వహీ పూర్తి కానంతవరకు." (తాహా : 114)

ఖజా : తీర్పు కోసం కూడా ఈ పదం వాడబడుతుంది.

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

**"వ ఖుజియ బైనహుమ్ బిల్ హఖ్ఖి"** وَقُضِيَ بَيْنَهُم بِالْحَقِّ

సత్యవంతమైన తీర్పుతో వారి మధ్య న్యాయం చేయటం జరిగింది.

*(జుమర్ సూరా : 75)*

ఖజా : పుట్టించటం కోసం కూడా ఈ పదం వాడబడుతుంది.

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

فَقَضٰهُنَّ سَبْعَ سَمٰوَاتٍ فِي يَوْمَيْنِ

**"ఫ ఖజాహున్న సబ్అ సమావాతిన్ ఫీ యౌమైని"**

ఆయన రెండు రోజుల్లో ఏడు ఆకాశాలు నిర్మించాడు.

*(హామీమ్ సజ్దా : 12)*

ఖజా : ఖాయమైన, నిశ్చితమైన విషయాన్ని కూడా ఖజా అంటారు.

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

**"వకాన అమ్రమ్ మఖ్జియ్యా"** وَكَانَ أَمْرًا مَّقْضِيًّا

(ఇదొక నిశ్చిత విషయం) (మర్యమ్ సూరా : 21)

ఖజా : ఈ పదంలో ధార్మిక ఆదేశం అనే అర్థం కూడా ఉంది :

وَقَضٰى رَبُّكَ أَلَّا تَعْبُدُوْا إِلَّا إِيَّاهُ

**"వ ఖజా రబ్బుక అల్లాతాబుదూ ఇల్లా ఇయ్యాహు...."**

మీరు తనను తప్ప మరెవరినీ ఆరాధించరాదని నీ ప్రభువు స్పష్టంగా ఆదేశించాడు. *(బనీ ఇస్రాయీల్ : 23)*

ఖజా : అవసరం తీర్చటం అనే అర్థంలో కూడా ఈ పదం వాడబడుతుంది.

ఉదా : **"ఖజైతు వతరీ"** (నేను నా అవసరం తీర్చుకున్నాను)

ఖజాకు ఒక అర్థం నెరవేర్చటం అని కూడా వస్తుంది.

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

**"ఫ ఇజా ఖజైతుమ్ మనాసికకుమ్"** فَإِذَا قَضَيْتُم مَّنَاسِكَكُمْ

(మీరు హజ్ విధులు నిర్వర్తించటం పూర్తవగానే....) *(బఖర సూరా :200)*

పైన పేర్కొనబడిన వాక్యాలన్నిటిలోనూ ఖజా పద ధాతువు ఉంది.

**46వ ప్ర : అదృష్టంలోని మంచీ చెడులన్నీ అల్లాహ్ తరఫు నుంచే జరుగుతాయా?**

జ : అదృష్టంలోని మంచి అయినా చెడు అయినా అల్లాహ్ తలచుకుంటేనే జరుగుతుంది. హజ్రత్ అలీ (రజి) కథనం : మేము బఖీ శ్మశానంలో ఒకరి అంత్యక్రియల్లో పాల్గొన్నాం. అంతలో అక్కడికి దైవప్రవక్త (సల్లం) వచ్చి కూర్చున్నారు. మేము కూడా ఆయన చుట్టూ కూర్చున్నాం. ఆయన దగ్గర ఒక బెత్తం ఉంది. ఆయన తల క్రిందికి దించుకొని ఆ బెత్తంతో నేలమీద గీకుతూ ఉన్నారు. కాసేపటికి (తల పైకెత్తి) "మీలోని ప్రతి ఒక్కడి కొరకు మరియు శ్వాస తీసుకునే ప్రతి జీవి కొరకు అల్లాహ్ అతని స్థానాన్ని స్వర్గంలోనో లేక నరకంలోనో చేశాడు. అలాగే అతడు అదృష్టవంతుడో లేక దురదృష్టవంతుడో కూడా రాయబడి ఉంది" అని చెప్పారు.

అది విని ఒక వ్యక్తి "దైవప్రవక్తా! మేము ఆ (తల)రాతను నమ్ముకొని పనులు చేయకుండా ఉండవచ్చా?" అని అడిగాడు.

అందుకాయన ఇలా అన్నారు: అదృష్టవంతుల్లోనివాడు అదృష్టవంతుల పనులు చేస్తాడు. దురదృష్టవంతుల్లోని వాడు దురదృష్టవంతుల పనులు చేస్తాడు.

తర్వాత ఆయన ఈ దైవసూక్తి పఠించారు:

فَأَمَّا مَنْ أَعْطَىٰ وَاتَّقَىٰ ۝ وَصَدَّقَ بِالْحُسْنَىٰ ۝ فَسَنُيَسِّرُهُ لِلْيُسْرَىٰ ۝
وَأَمَّا مَنْ بَخِلَ وَاسْتَغْنَىٰ ۝ وَكَذَّبَ بِالْحُسْنَىٰ ۝ فَسَنُيَسِّرُهُ لِلْعُسْرَىٰ

**"ఫ అమ్మా మన్ ఆతా వత్తఖా వసద్దఖ బిల్ హుస్‌నా ఫసనుయస్సిరుహూ లిల్‌యుస్‌రా, వ అమ్మా మమ్‌బఖిల వస్తగ్‌నా వ కజ్జబ బిల్ హుస్‌నా, ఫ సనుయస్సిరుహూ లిల్ ఉస్‌రా."**

ఎవరు (దైవమార్గంలో) ధనాన్ని వినియోగిస్తాడో, (దైవ అవిధేయతకు) భయపడ్తాడో, మంచిని సత్యమని అంగీకరిస్తాడో, అతనికి మేము సన్మార్గంలో నడిచేందుకు సౌకర్యాన్ని కలుగజేస్తాము. ఎవరు పిసినారితనం వహిస్తాడో, (దేవుని పట్ల) నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తాడో, పైగా మంచిని తృణీకరిస్తాడో అతనికి మేము కఠినమార్గంలో నడిచేందుకు సౌకర్యాన్ని కలుగజేస్తాము." *(లైల్ సూరా : 5 – 10)*

మరో హదీసులో ఇలా ఉంది :

"దురదృష్టవంతులకు దురదృష్టకరమైన పనులు సులువైనవిగా అగుపిస్తాయి. అదృష్టవంతులకు అదృష్టవంతుల పనులు సులువైనవిగా అగుపిస్తాయి."

తర్వాత దైవప్రవక్త (సల్లం) ఈ సూక్తి పఠించారు :

فَأَمَّا مَنْ أَعْطَىٰ وَاتَّقَىٰ ۝ وَصَدَّقَ بِالْحُسْنَىٰ

**"ఫ అమ్మా మన్ అతా వత్తఖా వసద్దఖబిల్ హుస్నా"**

ఎవరు దైవమార్గంలో ధనాన్ని ఖర్చుపెట్టాడో, (దైవ అవిధేయతకు) భయపడ్డాడో, మంచిని సత్యమని అంగీకరించాడో... (లైల్ : 5 - 10)

**47వ ప్ర : "లా ఇలాహ ఇల్లల్లాహ్"కు అర్థం ఏమిటి?**

**జ :** అల్లాహ్ తప్ప ఆరాధించదగిన దేవుడు మరెవ్వడూ లేడు.

రుజువు : అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

وَقَضَىٰ رَبُّكَ أَلَّا تَعْبُدُوا إِلَّا إِيَّاهُ

**"వ ఖజా రబ్బుక అల్లాతాబుదూ ఇల్లా ఇయ్యాహు"**

మీరు తనను తప్ప మరెవరినీ ఆరాధించరాదని నీ ప్రభువు నిర్ణయించాడు.
(బనీ ఇస్రాయీల్ : 23)

**"అల్లా తాబుదూ"**లో లా ఇలాహ అనే అర్థం ఉంది.

**"ఇల్లా ఇయ్యాహు"**లో ఇల్లల్లాహ్ అర్థం ఉంది.

**48వ ప్ర : అల్లాహ్ తన దాసులపై నమాజ్, ఉపవాసాలకంటే ముందు విధించిన తౌహీద్ ఏది?**

**జ :** అది తౌహీదుల్ ఇబాదహ్ - అనగా అల్లాహ్ తప్ప మరెవరినీ ప్రార్థించకుండా ఉండటం. ప్రవక్తలైనా, వలీలైనా మరెవరినైనా ప్రార్థించకుండా ఉండటం.

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

وَأَنَّ الْمَسَاجِدَ لِلَّهِ فَلَا تَدْعُوا مَعَ اللَّهِ أَحَدًا

**"వ అన్నల్ మసాజిద లిల్లాహి ఫలాతద్వూ మఅల్లాహి అహదా"**

మస్జిదులు అల్లాహ్‌వి. వాటిలో అల్లాహ్‌తో పాటు మరెవరినీ పిలవకండి.
(జిన్ సూరా : 18)

**49వ ప్ర : అవసరంలో ఉండి సహనం వహించేవాడు గొప్పవాడా లేక కృతజ్ఞుడైన ధనవంతుడు గొప్పవాడా? సహనం, కృతజ్ఞతకు పరిమితులు కూడా తెలుపండి.**

**జ :** అవసరంలో ఉండి సహనం వహించేవాడూ, ధనవంతుడై ఉండి కృతజ్ఞత

చూపేవాడు ఇద్దరూ గొప్పవారే. వారిరువురిలో ఎవరికి ఎక్కువ దైవం పట్ల భయభక్తులు ఉన్నాయో వారు తోటివారి కంటే గొప్పవారు.

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు :

إِنَّ أَكْرَمَكُمْ عِندَ اللَّهِ أَتْقَاكُمْ

**"ఇన్న అక్రమకుమ్ ఇందల్లాహి అత్ఖాకుమ్"**

మీలో అందరికంటే ఎవరు ఎక్కువ భయభక్తులు కలవారో వారే అల్లాహ్ దృష్టిలో అందరికంటే ఎక్కువ ఆదరణీయులు.

(హుజురాత్ సూరా : 13)

సహనం, కృతజ్ఞతల పరిమితి గురించి చెప్పాలంటే, వీటి గురించి పండితులు చెప్పే ప్రముఖ నిర్వచనం ఇది :

బాధ కలిగినప్పుడు అనుచితంగా ప్రవర్తించకుండా ఉండటం సహనం. అల్లాహ్ ఇచ్చిన ఆజ్ఞలకు విధేయత చూపటం, వాటిని పాటించటం కృతజ్ఞత.

**50వ ప్ర : చివరగా మీరు నాకు చేసే హితబోధ ఏమిటి?**

**జ :** మీరు తౌహీద్‌ను బాగా అర్థం చేసుకోండి. తౌహీద్ పుస్తకాలు చదవండి. ఇవి తౌహీద్ వాస్తవికతను, షిర్క్ వాస్తవికతను మీ ముందుంచుతాయి. దైవప్రవక్త (సల్లం) షిర్క్‌ను నిషేధించారు. ముష్రిక్ ఎన్నటికీ క్షమార్హుడు కాడనీ, స్వర్గం ముష్రిక్ కొరకు నిషేధించబడిందని హెచ్చరించారు. షిర్క్ చేసినవాడి సదాచరణలన్నీ నాశనమైపోతాయని హెచ్చరించారు.

తౌహీద్ వాస్తవికత ఎవరికయితే బోధపడిందో వారు సఫలీకృతులైనట్లే. ఏ తౌహీద్‌ను ఇచ్చి అయితే అల్లాహ్ తన ప్రవక్తను ప్రభవింపజేశాడో ఆ తౌహీద్ మూలం గానే మనిషి ముస్లింకు-బహుదైవారాధకులకు మధ్య భేదాన్ని గుర్తించగల్గుతాడు.

మొదటగా నేను మీకు హితోపదేశం చేసే విషయం ఏమిటంటే ముహమ్మద్ (సల్లం) అల్లాహ్ తరఫు నుండి తీసుకువచ్చినదాన్ని గట్టిగా పట్టుకోవాలి. ముహమ్మద్ (సల్లం) అల్లాహ్ దగ్గరి నుంచి మనిషికి అవసరమయ్యే విషయాలన్నీ తీసుకువచ్చారు. అల్లాహ్ సామీప్యానికి చేర్చే, స్వర్గంలోకి ప్రవేశింపజేసే ఏ విషయాన్నీ వదలిపెట్టలేదు. అల్లాహ్ నుంచి దూరం చేసే, శిక్షకు గురిచేసే విషయాలన్నింటి నుంచి ఆపారు. పైగా వాటి పర్యవసానాల గురించి హెచ్చరించారు. ముహమ్మద్ (సల్లం) ఈ లోకంలో ప్రభవింపబడిన తర్వాత ఇక మానవులకు ఎలాంటి సాకూ చూపెట్టటానికి వీలు లేకుండా పోయింది. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు :

إِنَّآ أَوْحَيْنَآ إِلَيْكَ كَمَآ أَوْحَيْنَآ إِلَىٰ نُوحٍ وَٱلنَّبِيِّـۧنَ مِنۢ بَعْدِهِۦ ۚ وَأَوْحَيْنَآ إِلَىٰٓ إِبْرَٰهِيمَ
وَإِسْمَـٰعِيلَ وَإِسْحَـٰقَ وَيَعْقُوبَ وَٱلْأَسْبَاطِ وَعِيسَىٰ وَأَيُّوبَ وَيُونُسَ وَهَـٰرُونَ
وَسُلَيْمَـٰنَ ۚ وَءَاتَيْنَا دَاوُۥدَ زَبُورًا ﴿١٦٣﴾ وَرُسُلًا قَدْ قَصَصْنَـٰهُمْ عَلَيْكَ مِن قَبْلُ وَرُسُلًا
لَّمْ نَقْصُصْهُمْ عَلَيْكَ ۚ وَكَلَّمَ ٱللَّهُ مُوسَىٰ تَكْلِيمًا ﴿١٦٤﴾ رُّسُلًا مُّبَشِّرِينَ وَمُنذِرِينَ
لِئَلَّا يَكُونَ لِلنَّاسِ عَلَى ٱللَّهِ حُجَّةٌۢ بَعْدَ ٱلرُّسُلِ ۚ وَكَانَ ٱللَّهُ عَزِيزًا حَكِيمًا ﴿١٦٥﴾

**ప్రవక్తా! మేము నీ వైపునకు వహీని పంపాము. నూహ్ వైపునకు ఆయన తర్వాత ప్రవక్తల వైపునకు పంపినట్లు మేము ఇబ్రాహీము, ఇస్మాయీల్, ఇస్‌హాఖ్, యాఖూబ్, యాఖూబ్ సంతతి, ఈసా, అయ్యూబ్, యూనుస్, హారూన్, సులైమాన్‌ల వైపునకు వహీ పంపాము. మేము దావూద్‌కు జబూర్‌ను ప్రసాదించాము. మేము ఇంతకు ముందు నీతో ప్రస్తావించిన ప్రవక్తల వైపునకు కూడా వహీని పంపాము. నీతో ప్రస్తావించని ప్రవక్తల వైపునకు కూడా పంపివున్నాము. సంభాషణలో మాదిరిగా మేము మూసాతో ప్రత్యక్షంగా మాట్లాడాము. ఈ ప్రవక్తలందరూ శుభవార్తను తెలిపేవారుగా, హెచ్చరిక చేసేవారుగా పంపబడ్డారు. వారి ఆవిర్భావం తరువాత, అల్లాహ్‌కు ప్రతికూలంగా వాదించటానికి ప్రజల వద్ద ఏ సాకూ మిగలకూడదని.**

**(సూరె నిసా : 163-165)**

అంటే ముహమ్మద్ (సల్లం) తమవెంట తెచ్చిన అతిపెద్ద విషయం, అన్నింటి కంటే ముందు ఆదేశించబడిన విషయం ఒకే అల్లాహ్‌ను ఆరాధించటం. ఆయనకు భాగస్వాములెవరూ లేరని నమ్మటం. ఇస్లాం ధర్మ సారాంశం ఇదే. అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు :

يَـٰٓأَيُّهَا ٱلْمُدَّثِّرُ ﴿١﴾ قُمْ فَأَنذِرْ ﴿٢﴾ وَرَبَّكَ فَكَبِّرْ

**"యా అయ్యుహల్ ముద్దస్సిర్ ఖుమ్ ఫఅన్‌జిర్ వ రబ్బక ఫకబ్బిర్."**

ఓ దుప్పటి కప్పుకున్నవాడా! లే లేచి (ప్రజలను) హెచ్చరించు. నీ ప్రభువు ఔన్నత్యాన్ని మాత్రమే కీర్తించు. (సూరె ముద్దస్సిర్ : 1-3)

"రబ్బక ఫకబ్బిర్" అంటే దేవుడు ఒక్కడేనని, ఆయనకు భాగస్వాములెవరూ లేరని చిత్తశుద్ధితో తమ ప్రభువు ఔన్నత్యాన్ని కీర్తించటం. నమాజు, జకాత్, రోజా, హజ్ మొదలగు ఇస్లామీయ చిహ్నాలన్నీ కూడా ఆ తర్వాత విధించ బడినవే. ఖుమ్ ఫ అంజిర్ అంటే తనకు భాగస్వాములెవరూ లేని అల్లాహ్ ఆరాధనలో చేయబడే షిర్క్ గురించి భయపెట్టటం.

'ఇన్‌జార్' అంటే వ్యభిచారం, దొంగతనం, వడ్డీ, ప్రజలమీద దౌర్జన్యం మొదలగు ఘోర పాపాల గురించి భయపెట్టడం.

ఈ (తౌహీద్) సూత్రం ఇస్లాం ధర్మపు గొప్ప ప్రాధాన్యత గల సూత్రాల్లోనిది. అందుకోసమే అల్లాహ్ సృష్టిరాశుల్ని సృష్టించాడు.

وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنسَ إِلَّا لِيَعْبُدُونِ ۝

**వమా ఖలఖ్‌తుల్ జిన్న వల్ ఇన్‌స ఇల్లా లియాబుదూన్.**

**(జరియాత్ : 56)**

"మేము జిన్నాతులను, మానవులను కేవలం మా ఆరాధన కోసం మాత్రమే పుట్టించాము".

దానికోసమే అల్లాహ్ ప్రవక్తల్ని పంపించాడు. గ్రంథాలను అవతరింప జేశాడు. وَلَقَدْ بَعَثْنَا فِي كُلِّ أُمَّةٍ رَّسُولًا

أَنِ اعْبُدُوا اللَّهَ وَاجْتَنِبُوا الطَّاغُوتَ

మేము ప్రతి జాతిలోనూ ఒక ప్రవక్తను ప్రభవింపజేశాము. అతని ద్వారా అందరికీ ఇలా హెచ్చరిక చేశాము :

**"అల్లాహ్‌ను ఆరాధించండి. మిథ్యా దైవాల ఆరాధనకు దూరంగా ఉండండి." (నహ్ల్ : 36)**

ఈ తౌహీద్ మూలంగానే ప్రజలు ముస్లింలుగా, కాఫిర్లుగా విడిపోయారు. అల్లాహ్‌కు ఇతరుల్ని భాగస్వాములుగా నిలబెట్టకుండా ఒకే దేవుణ్ణి విశ్వసించే వాడిగా అల్లాహ్‌ను కలుసుకున్న వ్యక్తి స్వర్గానికి వెళ్తాడు.

అల్లాహ్‌కు ఇతరులను భాగస్వాములుగా నిలబెడ్తూ అల్లాహ్‌ను కలుసుకున్నవాడు (మరణించినవాడు) నరకానికి వెళ్తాడు. అతను ప్రజల్లో అందరి కంటే ఎక్కువగా ఆరాధనలు చేసేవాడయినా సరే;

**వ సల్లల్లాహు వ సల్లమ అలా రసూలినా ముహమ్మదిన్ సల్లల్లాహు అలైహి వసల్లం వఅలా అలిహీ వ అస్‌హాబిహీ అజ్‌మాయీన్.**




హదీస్ పబ్లికేషన్స్, హైదరాబాద్